నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
గురువారం 9 మార్చి 2023

వాల్ పోస్టర్ విడుదల



నవతెలంగాణ -మహమ్మదాబాద్

ఈ నెల15 న వికారాబాద్ జిల్లాలో జరిగే భీమ్ దీక్ష సభ వాల్ పోస్టర్ బుధ వారం మండల కేంద్రంలోని స్వేరో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆక్మపూర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఈనెల 15న జరిగే భీమ్ దీక్ష సభ జిల్లా నాగమూలల నుండి అధిక సంఖ్య లో ప్రజలు వచ్చి ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో స్వేరో సర్కిల్ అధికార ప్రతినిధి ఎర్రంపల్లి శ్రీనివాస్, జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత ఈ పవన్ కుమార్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దానకారి సురేష్, బుచ్చన్న, జంగయ్య,శివరాం,శేఖర్,శ్రీనివాస్, మహమ్మద్ షఫీ,వెంకట్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తాసిల్దార్‌కు సన్మానం



నవతెలంగాణ-గండీడ్

మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా తాసిల్దార్ జ్యోతిని, కార్యాలయ మహిళా సిబ్బందిని, పూలమాలవేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ ఇంతియాజుద్దీన్ మాట్లాడుతూ.. మహిళలు అన్నిరంగాల్లో రాణించాలనితెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ, సీనియర్ అసిస్టెంట్, వీఆర్ఏలు కార్యాలయ సిబ్బంది, రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్లాటు ఒకరిది.. ఇంటి నంబర్ మరొకరిది..!

- నిద్రావస్థలో అధికారులు • చట్టాల్లోని లొసుగులు .. అక్రమార్కులకు వరాలు



నవతెలంగాణ-జడ్చర్ల

ప్లాటు ఒకరిది ఇంటి నెంబర్ మరొకరికి ఇచ్చిన వైనం జడ్చర్ల పట్టణంలో చోటు చేసుకుంది. బాధితులు, అధికారుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. బాదేపల్లి పట్టణంలోని సర్వే నెంబర్ 149 బైపస్‌లో పట్టణానికి చెందిన బృందం గోపాల్, మన్యం రెడ్డి యాదిరెడ్డిలు దాదాపు 510 గజాల స్థలాన్ని సత్యనారాయణ అనే వ్యక్తి ద్వారా 2021 లో కొనుగోలు చేసినారని పేర్కొన్నారు. ప్లాట్‌కొనుగోలు అనంతరం ప్లాట్ చుట్టూ కాంపౌండ్ వాల్ పెట్టించి చిన్న రూమ్ నిర్మాణం చేసినట్టు తెలిపారు. వారి ప్లాట్ సమీపంలోని ప్రభుత్వం కొత్తగా నిర్మిస్తున్న వందపడకల ఆస్పత్రి ఏర్పాటు అవుతుండడంతో ఇన్నాళ్లు నిర్మాణంకోసం అనుమతులు తీసుకోలేదని వాపోయారు. ఇటీవల ఆస్పత్రి నిర్మాణం పూర్తి కావడంతో ఆమె కూడా ఏదైనా నిర్మాణం చేపట్టాలని నిర్మాణ అనుమతుల కోసం మున్సిపాలిటీ దరఖాస్తు చేసుకునేందుకు ఉన్న స్థలాన్ని చదును చేసేందుకు వెళ్లగా అప్పటికే తమ స్థలంపై మున్సిపల్ కమిషనర్ మరొకరికి ఇంటినెంబర్ కేటా యించినట్టు తెలుసుకొని అవాక్కయామన్నారు. జడ్చర్ల పట్టణానికి చెందిన డి కృష్ణయ్య అనే వ్యక్తి తమ ప్లాటులో ఉన్న ఇంటిపై నెంబర్ ఎలా తీసుకున్నాడు తెలియక కార్యాలయం చుట్టూ ప్రదక్షిణ చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్నాళ్లు ప్లాట్లు డబల్ రిజిస్ట్రేషన్ అవుతుంటే ఈ కొత్తగా ఒకరి ఇంటిపై మరొకరికి అధికారుల నెంబర్ కేటాయించడం వివాదాలకు తావిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జడ్చర్ల పట్టణానికి చెందిన డి కృష్ణయ్య అనే వ్యక్తి 2022 జులై 22న ఇంటి నెంబర్ తీసుకున్నాడని ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడంతో అధికారులు నెంబర్ కేటాయిం చినట్లు తెలుస్తుంది. కానీ అతను సబ్మిట్‌చేసిన డాక్యుమెంట్లలో సర్వేనెంబర్ 149/2 అని ఉండగా 149/1లో ఇలాంటి నెంబర్ ఎలా ఇచ్చారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అధికారులు ఇంటి అనుమతులు ఇచ్చే సమయంలో ఎందుకు చూసు కోలేదు అంటు బాధితులు ప్రశ్నిస్తున్నారు.

అక్రమార్కులకు వరాలు..

తెలంగాణ ప్రభుత్వం వచ్చాక తీసుకొచ్చిన చట్టాలతో కొందరు అక్రమార్కులకు కొందరు అవినీతి అధికారులకు అవి వరాలుగా మారాయని ఈ సంఘటనలే ఉదాహరణగా నిలుస్తున్నాయి. ఇంటి అనుమతి కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోగా 15రోజులలో అనుమతులు ఇవ్వకపోయినా నేరుగానే ఇంటి అనుమతులు వస్తాయని ప్రభుత్వం ప్రకటిం చింది. దీంతోపాటు ఎవరైతే అనుమతులకోసం దరఖాస్తు చేసుకుంటున్నారు వారే సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుందని చెప్పడంతో ఇది అధికారులకు వరంగా మారిందని చెప్పుకోవాలి.

డాక్యుమెంట్లు పరిశీలిస్తాం:



గత ఏడాది జడ్చర్లకు చెందిన డి కృష్ణయ్య అనే వ్యక్తి ఇంటి నెంబర్‌కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోగా తమ అధికారులు అక్కడికి వెళ్లి పరిశీలించి అక్కడ ఉన్న స్ట్రక్చర్ ప్రకారం ఇంటి నెంబర్ కేటాయించాం. ఇంటి అనుమతులు లేకపోవడంతో అతడికి నిబంధనలు మేరకే ఇంటి నెంబర్ కేటాయించాం. ఇప్పుడు అసలు తమదని బృందం గోపాల్ అనే మరో వ్యక్తి రావడంతో సమస్య ఏమిటో తెలుస్తుంది. ఇద్దరి డాక్యుమెంట్లు పరిశీలించి న్యాయం చేస్తాం.

\- కమిషనర్, షేక్ మహమ్మద్

సమాజం మనుగడకు మహిళలే వారధి

- డాక్టర్ డి.రామ్ కిషన్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

సమాజం మనుగడకు మహిళలే వారధులు అని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ రామ్ కిషన్ అన్నారు. అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని బుధవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మహిళ కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించి మహిళా దినోత్సవ సభను నిర్వహించారు. వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ సూపర్వైజర్, మహిళా విభాగాల కార్మికులకు జ్ఞాపికలతో పాటు బహుమతులు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన డాక్టర్ డి.రామ్ కిషన్ మాట్లాడుతూ.. మహిళలు విద్యా వైద్యం ఉపాధి రాజకీయ ఆర్థిక రంగాల్లో ఎన్ని కష్టాలు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతూ సమాజం నడవడికకు మహిళలే చోదక శక్తిగా నిలబడాలని ఆకాంక్షించారు. మహిళలు అనేక పోరాటాల ఫలితం గా సాధించుకున్న మహిళా చట్టాలపై నిత్యం అవగాహన పెంచుకొని ప్రభుత్వం కల్పిస్తున్న రక్షణ కవచంలో సువర్ణ అక్షరాలతో లిఖించే విధంగా శక్తినంత కూ డగ ట్టుకుని నవసమాజ నిర్మాణానికి బాటలు వేయాలని పిలుపునిచ్చార.ఈ కా ర్యక్ర మంలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం. మధుసూదన్‌రెడ్డి, తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐ టీయూసీ) ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పి. సురేష్, రాష్ట్ర సమితి సభ్యురాలు ఎస్. పద్మ, తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ నేత గోపాల్‌నాయక్, జనరల్ ఆస్పత్రి బ్రాంచ్ మహిళా నేతలు కార్మికులు సత్యమ్మ, సరోజ, చంద్రకళ, నాగలక్ష్మి, లక్ష్మమ్మ, కవిత, సునీత, జ్యోతి, శైలజ, లక్ష్మి, చిట్టెమ్మ, ఇందిరా, మంజుల, బ్రాంచ్ అధ్యక్షుడు బి చెన్నయ్య, కో-శాధికారి ఎస్. దేవానంద్, ఉపాధ్యక్షుడు బాలకోటి, రాఘవేందర్, యాదయ్య, అంజి, రామకృష్ణ, భీమయ్య, నరేష్ పాల్గొన్నారు.

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- కలెక్టర్ జి.రవినాయక్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఈనెల 15 నుంచి ఏప్రిల్ 3వరకు జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పబ్లిక్ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ జి. రవి నాయక్ ఆదేశించారు. బుధవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో ఇంటర్మీడియట్ ,పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఏర్పాట్ల విషయమై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇంటర్ పరీక్షలు మార్చి 15 నుండి ఏప్రిల్ 3 వరకు నిర్వహించడం జరుగుతున్నదని, ఇందుకుగాను జిల్లాలో 32 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం 10802 మంది విద్యార్థులు, రెండవ సంవత్సరం 9422 మంది విద్యార్థులు మొత్తం 20వేల 224 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. పదవ తరగతి పరీక్షలు ఏప్రిల్ 3 నుండి 13వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, ఇందుకుగాను జిల్లాలో 59 రెగ్యులర్ పరీక్ష కేంద్రాలు ,1 ప్రైవేట్ కేంద్రం మొత్తం 60 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. 12,561 మంది రెగ్యులర్ విద్యార్థులు, 268 మంది ప్రైవేట్ విద్యార్థులు, మొత్తం 12,829 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరుకానున్నట్లు కలెక్టర్ వెల్లడించారు .పదవ తరగతి పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 వరకు ఉంటాయని తెలిపారు. ఇంటర్, పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా చూసుకోవాలని, ప్రభుత్వ ఆదేశాలను తూ.చా తప్పకుండా పాటించాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా పరీక్షల నిర్వహణలో ఇంటర్మీడియట్, పదవ తరగతి బోర్డు ఆదేశాల మేరకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, విద్యార్థులు పరీక్షల ఒత్తిడిలో ఉంటారని ,అందువల్ల వారికి అవసరమైన ఏర్పాట్లన్నీ చేయాలన్నారు. ఆర్టీసీ ద్వారా ఆదనపు బస్సులను నడపాలని ,సకాలంలో బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఏఎన్ఎం, మెడికల్ అధికారులతో పాటు పారామెడికల్ సిబ్బంది, అవసరమైన మందులతో ఫస్ట్ ఎయిడ్ ఏర్పాటు చేయాల్సిందిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణను ఆదేశించారు. అన్ని పరీక్ష కేంద్రాలలో తాగునీరు, నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రశ్నాపత్రాలను స్పీడ్ పోస్టు ద్వారా పంపించేందుకు పోస్టల్ శాఖ చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షలు నిర్వహించే రోజులలో 144 సెక్షన్ విధించడంతోపాటు, జిరాక్స్ కేంద్రాలు మూసి ఉంచేలా ఉత్తర్వులు జారీ చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పోలీస్ శాఖ తరపున అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాల్సిందిగా పోలీసు అధికారులతో కోరారు. ఇంటర్ పరీక్షలతో పాటు, పదో తరగతి పరీక్షలకు ఫ్లైయింగ్ స్క్వాడ్ సిట్టింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, దీంతోపాటు జిల్లా, మండల స్థాయి అధికారులను ప్రత్యేకంగా ప్రతి కేంద్రానికి ఒకరి చొప్పున నియమించడం జరుగుతుందని, వీరు సంబంధిత పరీక్ష కేంద్రంలోనే ఉంటారని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, డీఈవో యాదయ్య, సంబంధిత శాఖల జిల్లా అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

హర్ష త్యాగాన్ని ఉపాధ్యాయులు గుర్తించాలి

- పీసీసీ కార్యదర్శి వినోద్ కుమార్

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

ఉపాధ్యాయుల కోసం ఉద్యోగాన్ని వదులుకొని ప్రభుత్వంపై నిరంత రం పోరాడుతున్న గాలి హర్ష వర్ధన్ రెడ్డి త్యాగాన్ని గుర్తించాలని కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వినోద్‌కుమార్ కోరారు. బుధవారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. ఉపాధ్యాయుడిగా 16 సంవత్సరాలు సర్వీస్ ఉన్నప్పటికీ ప్రభుత్వాలు ఉపాధ్యాయులకు చేస్తున్న అన్యాయాన్ని సహించలేక రాజీనామా చేసి ఉద్యమంలోకి వచ్చిన వ్యక్తి హర్షవర్ధన్ రెడ్డి అనే వారు గుర్తు చేశారు. 18 సంవత్సరాలు మాత్రమే ఉద్యోగం చేసినప్పుడు కూడా నిరంతరం మారుమూల ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పై పోరాటం చేశారని తెలిపారు. తెలంగాణ పోరాటంలో తెలంగాణ పీఆర్టీయూని స్థాపించి ఉద్యమంలో కీలక భూమిక పోషించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ బలపరిచిన హర్షవర్ధన్ రెడ్డికి ఉపాధ్యాయులంతా మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో పీసీసీ ఉపాధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, మీడియా సెల్ కన్వీనర్ బెనహర్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ- రాజాపూర్

మండలంలోని ఈద్గాన్‌పల్లి గ్రామ పంచాయతీకి చెందిన మేకల నందిని, మేకల ఆంజనేయులు కుమార్తె నందిని వివాహానికి రూ. 10వేలు యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సహాయన్ని అందించిన పార్టీ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి అందించినా సాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో అభిమన్యు యువ సేన నాయకులు పార్టీ గ్రామ అధ్యక్షుడు కాగుల రాములుయాదవ్, సర్పంచ్ అలివేలుశ్రీనివాస్ నరేందర్ రెడ్డి, కృష్ణయ్యగౌడ్, జనిగేల శేఖర్‌యాదవ్, అభిమన్యు యువ సేన మండల ఉపాధ్యక్షుడు రాఘవేందర్, ధరమోని బాలయ్యయాదవ్, వార్డు సభ్యులు గోర శ్రీనివాస్‌గౌడ్, గ్రామ రైతుబంధు ప్రధాన కార్యదర్శి బండారి నర్సింహ, శివకుమార్‌యాదవ్, కుర్మయ్య, మల్లేష్‌యాదవ్, ఆంజనేయులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-గండీడ్

మండల పరిధిలోని పెద్దవార్వాల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బొక్క రాములు వ్యవసాయ పొలంలో విద్యుత్ షాక్ గురై అకాలమరణంచెందారు. విషయం తెలుసుకున్న కొప్పులమహేశ్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివా ళులర్పించారు. కార్యకర్త మృతి మాకు తీరనిలోటు అని ఈ సందర్భంగా వారు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడుశ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఈశ్వర య్య గౌడ్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పెంట్యా నాయక్, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ లక్ష్మీనారాయణ, నాయకులు గోపాల్ రెడ్డి, ఉప్పరి గోపాల్, కో- ఆప్షన్ నెంబర్ సలీం, సర్పంచ్ లలితాచెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ మహాసభలను విజయవంతం చేయాలి

నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

ఈ నెల 9న జోగులాంబ జిల్లా గద్వాలలో జరిగే దళిత జర్నలిస్టుల రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని డి జె ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సంగం కురుమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మహాసభలకు రాష్ట్ర దళిత జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులు కాశం పోగు జాన్ హాజరవుతున్నారని అదేవిధంగా ఈ మహాసభలు జోగులాంబ గద్వాల జిల్లా హరిత హొటల్లో నిర్వహించడం జరుగుతుందని ,ఇట్టి మహాసభలకు దళిత జర్నలిస్టులందరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మహిళ చట్టాల అమలులో ముందుంటాం

- జిల్లాలో బాలికల విద్య పెరగాలి
- బాల్యవివాహాలు అరికట్టాలి
- కలెక్టర్ రవి నాయక్



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

మహిళలను వేధింపులకు గురి చేయకుండా నివారించడంలో భాగంగా ప్రభుత్వాలు తీసుకువచ్చిన చట్టాలను తప్పనిసరిగా అమలుచేసి మహిళలకు అండగా ఉంటామని కలెక్టర్ జి. రవి నాయక్ స్పష్టం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో జిల్లా మహిళా, శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యం లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅ తిథిగా హాజరయ్యారు. మహిళలు, గత సంవత్సరంలో సాధించిన విజ యాలు, మునుముందు చేయబోయే కార్యక్రమాలపై చర్చకు మహిళా దినోత్సవం ఒక వేదిక లాంటిదని కలెక్టర్ అన్నారు. మహిళలు, పిల్లల రక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ చట్టాలతోపాటు, ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని ఆయన తెలిపారు. రాష్ట్రప్రభుత్వం మహిళా దినోత్సవం సందర్భంగా ప్రారం భించిన ఆరోగ్య మహిళ, వడ్డీ లేని రుణాలు తదితర కార్యక్రమాలను జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ దృష్ట్యా ప్రారంభం చేయలేదని, కోడ్ ముగిసిన తర్వాత వీటిని అమలు చేస్తామని తెలిపారు. కోవిడ్ తర్వాత జిల్లాలో బడి మానేసిన బాలికల సంఖ్య పెరిగిందని, అందువల్ల మళ్లీ వారందరినీ తిరిగి పాఠశాలలకు తీసుకురావాల్సిన అవసరం ఉందని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో ఇంకా అక్కడ క్కడ బాల్య వివాహాలు జరుగుతున్నాయని, గ్రామస్థాయిలో అంగన్వాడీలు, పం చాయతీ కార్యదర్శులు, గ్రామస్థాయి ప్రభుత్వ యంత్రాంగం వీటిని అరికట్టడం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని తెలిపారు. జిల్లా, డివిజన్, మండల స్థాయి లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో మహిళలు పనిచేసే చోట వేధింపులకు గురి కాకుండా చట్టాలను తప్పనిసరి చేసి వాటిని కచ్చితంగా అమలు చేసేం దుకు చర్యలు తీసుకుంటామని, ఈ విషయంపై మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి కమిటీలను పటిష్టం చేయాలని తెలిపారు. ఎక్కడైనా మహిళలపై ఫిర్యాదులు వస్తే తక్షణమే చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. ఎస్పీ కే. నరసింహ మాట్లాడుతూ.. స్త్రీ శక్తి స్వరూపిణి అని, ప్రపంచంలో సగభాగానికి పైగా మహిళలే ఉన్నారని, ఎన్నో రంగాలలో మహిళలు ముందుండి ఎంతో మందికి స్ఫూర్తి దాయకమవుతున్నారని, ధైర్యంతో మహిళ ఇంకా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ వారున్న రంగాల్లో అత్యున్నత ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థలు, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె .సీతారామారావు, ప్రత్యేక కలెక్టర్ పద్మశ్రీ, అడిషనల్ పీడీ శారద, మత్స్య శాఖ ఏడీ రాధారోహిణి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షే మ అధికారిణి ఇందిర, డీఆర్డీవో యాదయ్య డీఎంహెచ్‌వో కృష్ణ, ఐసీడీఎస్ సూ పర్వైజర్స్ రాజరాజేశ్వరి తదితరులు ఉన్నారు. అనంతరం కలెక్టర్, ఎస్పీలు మహి ళా జిల్లా అధికారులను, మహిళలను ఘనంగా సన్మానించారు.

అమ్మపూర్ రైతులకు అండగా ఉంటాం

- వ్య. కా. స జిల్లా కార్యదర్శి కడియాల మోహన్

నవ తెలంగాణ -మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి

అమ్మాపూర్ రైతులకు అండగా ఉంటామని కురుమూర్తి స్వామి గుట్టకు తొవ్వుతున్న క్వారీ పనులను నిలిపి వేసేంతవరకు పోరాటం నిర్వహిస్తామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ హెచ్చరించారు. బుధవారం చిన్నచింతకుంట మండలంలోని అమ్మాపూర్‌లో కురుమూర్తిస్వామి గుట్టకు తొవ్వుతున్న క్వారీపనులు నిలిపివేయాలని చుట్టుపక్కల ఉన్న రైతుల పంట పొలాలను కాపాడాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు మద్దూరు రవీందర్ జిల్లా అధ్యక్షుడు పీ జగన్‌లతో కలిసి రైతుల పొలాలను సందర్శిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గత సంవత్సరం నుంచి రైతులు తమ పొలాల్లో పంటలు పండటం లేదని, రైతులు వేసుకున్న బోర్లు మొత్తం పుడుకుపోతుందన్నారు. తక్షణమే తవ్వకాలు నిలిపి వేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షణ పెద్దఎత్తున పోరాటం చేస్తాం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వి హన్మంతు, సహాయ కార్యదర్శి భగవంతు, పాండు, గోపనపల్లిరాజు, శివలిలా, కురుమూర్తి, ఖాదర్, మైబు, సాయిలు, నాయకులు కోట్ల ఆంజనేయులు, దేవరకొండ వరికుప్పల్ జనార్దన్ పాల్గొన్నారు.



ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నవ తెలంగాణ- మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం మద్య నిషేధాన్ని అములుచేయాలని, మహిళా కమిషన్ ఏర్పాటు చేయాలని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శికంది కొండ గీత అన్నారు. బుధవారం తెలకపల్లి మండల కేంద్రంలోనీ శివగంగ ఫంక్షన్ హాల్ లో చంద్ర కళ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలు కూడా పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్నప్పటికీ ఆయా రంగాల్లో కూడా ఎక్కడో ఒకచోట అణిచివేతకు గురవుతున్నట్లు గుర్తు చేశారు. పురుషులు కూడా మహిళలను గౌరవిస్తూ వారిని ఆయా రంగాల్లో రాణించేందుకు ప్రోత్సహించాలని అన్నారు. చదువు లేకపోవడం, సమాజం పట్ల అవగాహన లేకపోవడంతో మహిళలు వివక్షతకు గురవుతున్నారని, ప్రపంచం విజ్ఞానం వైపు దూసుకుపోతుంటే మన దేశం ఆచారాల పేరుతో మహిళలను వంటింటికే పరిమితం చేయాలనే విధంగా పరిస్థితులు కొనసాగుతున్నాయన్నారు. రాజ్యాంగబద్ధంగా వచ్చిన మహిళ హక్కులను అమలు చేయాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు లక్ష్మణ్ గౌడ్, సిఐటియు నాయకులు విజయ్ గౌడు ప్రభావతమ్మ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం రిషి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేశామని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ అన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మహిళా పోలీస్ స్టేషన్ సిఐ హనుమప్ప, షిటీం మేడం శకుంతల హాజరై మాట్లాడుతూ.. దేశంలో రాష్ట్రంలో చాలామంది మహిళలపై దాడులు అత్యాచారాలు జరుగుతున్నాయని అన్నారు. పోలీస్ వ్యవస్థ షిటీం అనే పేరుతో చాలా కంట్రోల్ చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులు, మహిళలకు ఏ కష్టం వచ్చినా 100నెంబర్‌కి డయల్ చేయాలని సూచించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు కరస్పాండెంట్ విజేత వెంకట్ డ్డి తెలిపారు. బుధవారం కళాశాలలో పనిచేసే అధ్యాపకురాలను మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ ను శాలువా మరియు పూల మొక్కతో సన్మానించారు. రిషి జూనియర్ కళాశాల డైరెక్టర్ చంద్రకళ మేడం, వెంకటయ్య, గీతా, ఎస్ఎఫ్ఐ నాయకులు భరత్, నందు, రాము, కళాశాల ప్రిన్సిపాల్ గీతాదేవి, అకాడమీ ఇన్చార్జ్ పావని, యాజమాన్య సభ్యులు కోట్ల శివకుమార్ యాదవ్, రాఘవేందర్ రావు, నాగేందర్ పాల్గొన్నారు

జడ్చర్ల : మహిళలను అన్ని రంగాలలో ముందుకు తీసుకురావాలని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక డిగ్రీ కళాశాల ఆవర్ణంలో ని ఇండోర్ స్టేడియంలో గ్రెస్ క్యాన్సర్ ఫౌండేషన్, సీఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచితక్యాన్సర్ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అధునాతన టెక్నాలజీతో నిర్వహిస్తున్న క్యాన్సర్ పరీక్షలను ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు. అనంతరం ఇంటర్ కళాశాల వార్షికోత్సవంలో పాల్గొన్న ఆయన విద్యార్థి దశ ఎంతో ఉత్తమమైనదని ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకొని ఉన్నత స్థానానికి రావాలని అన్నారు. కళాశాల అభివృద్ధి కోసం దాదాపు 50లక్షల రూపాయలను కేటాయిస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మహిళ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడు తూ.. తెలంగాణ ప్రభుత్వం తొమ్మిదేండ్ల పాలనలో మహిళల అభ్యున్నతి, సాధికారతే లక్ష్యంగా వారి సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ప్రవేశపెట్టిన పథకాలతో రాష్ట్రం మహిళా సంక్షేమ రాష్ట్రంగా వెలుగొందుతున్నదని తెలిపారు. అనంతరం వివిధ రంగాల్లో ప్రతిభ కనబరుస్తూన్న మహిళలను ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, మున్సిపల్ చైర్పర్సన్ దోరిపల్లి లక్ష్మీ, వైస్ చైర్పర్సన్ పాలది సారిక, వార్డు కౌన్సిలర్లు ఉమాదేవి,లత, శ్రీశైలమ్మ, జ్యోతిరెడ్డి పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్: అదేవిధంగా సమాజంలో సగభాగం ఉన్న మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలని, స్వేచ్ఛ, సమానత్వం సాధనకోసం, మహిళల సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయులు ఉద్యమించాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర నాయకురాలు డబ్లు. హేమలత, జిల్లా ఉపాధ్యక్షురాలు పి ఉమాదేవి పిలుపునిచ్చారు. టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కమి టీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కాలేజిలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని నిర్వహించారు. ఈ కార్యకమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీ ఎస్ యు టి ఎఫ్ రాష్ట్ర సీనియర్ నాయకులు యస్. కిష్టయ్య మాట్లాడుతూ శ్రామిక మహిళ హక్కుల సాధన దినం సందర్భంగా హక్కుల సాధన, రక్షణ కోసం అంకితం కావా లన్నారు. బాల్యం నుంచే ఆడపిల్లలను చైతన్య పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పి ఉమాదేవి, రాష్ట్ర నాయకులు హేమలత, జిల్లా మహిళా నాయకులు జయంతి, రేవతి, ప్రభావతి, పి రాధ, రాధమ్మ పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నంచర్లలో బుధవారం సర్పంచ్ కేఎం అనసూయనారాయణ ఆధ్వర్యంలో పాఠశాల మహిళా ఉపాధ్యాయులకు, వార్డ్ నెంబర్లుకు, అంగ న్వాడీ టీచర్లకు, ఆశావర్కర్లకు, పంచాయతీ సిబ్బందికి మహిళా దినోత్సవం సందర్భంగా శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామల, శ్రీదేవి, మంజుల, కృష్ణవేణి, పద్మ, అంజిలమ్మ, కవిత, అంగన్వాడీ టీచర్లు మొనమ్మ, సుజాత, ఆశ వర్కర్ భారతమ్మ పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్: రిషి కళాశాలలో..



జడ్చర్లలో..



మహమ్మదాబాద్‌లో..



ఎస్పీకి ఘన సన్మానం

వనపర్తి రూరల్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా మహిళా నాయకురాలు సాదే భాగ్యమ్మ జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తిని శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో ఐపీఎస్ సాధించినందుకు ఎస్పీని అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు పొంది చదువుల తల్లి సావిత్రిబాయి పూలే ,రమాబాయి అంబేద్కర్ ,షేక్ ఫాతిమా గార్ల ఆదర్శంతో సమాజ సేవ చేయాలని ఆకాంక్షించారు. బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు అయిన మాయావతి తనదైన పాత్ర పోషించి ఉక్కు మహిళగా నిలిచారని అలాంటి మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు నాగనమోని చెన్నా రాములు, సుభాష్ చంద్ర ,గంధం వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి త్వరగా కోలుకోవాలని ప్రార్థనలు



వీపనగండ్ల : మండలంలోని కల్వరాల గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి త్వరగా కోలుకోవాలని దర్గా వద్ద ముస్లిం సోదరులు బుధవారం ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా మైనార్టీ నాయకుడుఎండీ సర్దార్ మాట్లాడుతూ మంత్రి నిరంజన్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని, ఆయన ఆయురారోగ్యాలతో ఉండి ప్రజలకు సేవలు అందించాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు , మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీని జయప్రదం చేయండి

– రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వరచారి



నవ తెలంగాణ – వనపర్తి

కేంద్రప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5న ఢిల్లీలో చేపట్టనున్న ర్యాలీలో జిల్లా నుంచి రైతులు, హమాలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్య దర్శి పరమేశ్వరాచారి కోరారు. బుధవారం వనపర్తి వ్యవసాయ మార్కెట్‌ను రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర ఆచారి ఆధ్వర్యంలో నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే కేంద్ర బీజేపీ ప్ర భుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఢిల్లీలో జరిగే ర్యాలీకి పెద్ద ఎత్తున తరలిరావాలని హమాలీ యూనియన్ నాయకులకు రైతులకు కరపత్రాలు పంపిణీ చేశారు. కేంద్రప్రభుత్వం రైతులకు నష్టం కలిగించే మూడు వ్యవసాయ చట్టాలను తీసుకువస్తే దానికి వ్యతిరేకంగా రైతులు పెద్ద ఎత్తున ఢిల్లీలో 14 నెలలపాటు ఎండనక వాననక చలిలో దాదాపు 670 మంది చనిపోయాంని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు నల్ల వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకునే వరకు తాము వెనక్కి తగ్గేదే లేదని ఢిల్లీలో పెద్ద ఎత్తున ధర్నా చేస్తూ ఉంటే నరేంద్ర మోడీ మూడు వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకుంటామని చెప్పినా ఇప్పటివరకు అమలు చేయలే దన్నారు. ఇప్పటికైనా అమలు చేయాలని అదేవిధంగా కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడులు తెచ్చిందన్నారు. కార్మిక చట్టాలు లేకుండా కార్మికులకు ఎనిమిది గంటలు పని కాకుండా 12 గంటలు పనిచేసే విధంగా ఈ చట్టాలు తీసుకొచ్చారని వివరించారు. వాటిని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పని దినాలను తగ్గిస్తూ బడ్జెట్లో భారీ కోత విధించారని వాపోయారు. కార్మికులు, రైతులకు వ్యవసాయ కూలీలకు మధ్యతరగతి ,పేద ప్రజలకు నష్టం కలిగించే చటాలన్నింటినీ వెనక్కి తీసుకోవాలని ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే భారీ ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ నాయకులు రాములు, నరసింహ, నారాయణ, వెంకటయ్య,నాగన్న, రైతుశ్రీనివాసులు,రాజు, వెంకటేష్ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి : ఇన్‌చార్జి కలెక్టర్



వనపర్తి : వనపర్తి పట్టణ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు మున్సిపల్ సిబ్బంది చర్యలు తీసుకోవాలని వనపర్తి జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం వనపర్తి పట్టణంలోని రాజీవ్ చౌక్ నుండి ఇందిరా చౌక్ హాస్పిటల్ దగ్గర రోడ్డు పనులు, శానిటేషన్ పనులను కలెక్టర్ పరిశీలించారు. హౌసింగ్ బోర్డ్ దగ్గర నర్సరీని పరిశీలించి మొక్కలను తనిఖీ చేశారు. రానున్న వేసవి దృష్టిలో పెట్టుకొని ప్రతిరోజు ఉదయం, సాయంత్రం మొక్కలకు నీరు పట్టించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి, ఏఈ భాస్కర్, హేమలత, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తాహసీల్దార్‌కు సన్మానం



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని తాహసీల్దార్ కార్యాలయంలో స్థానిక తాహసీల్దార్ సింధుజను కార్యాలయ సిబ్బంది బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె సేవలను పలువురు కొనియాడారు. మునుముందు ఉన్నత స్థాయికి ఎదిగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప తాహసీల్దార్ చాణిక్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, జూనియర్ అసిస్టెంట్లు, రాజేంద్రప్రసాద్, వీఆర్వో శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఉరేసుకుని వ్యక్తి మృతి

వనపర్తి రూరల్ : ఉరేసుకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన జిల్లా పరిధి. లోని మెట్టుపల్లె 6 వార్డులో బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై యుగంధర్ రెడ్డి కథనం ప్రకారం.. గోకం కురుమన్న (55)రాలు కుమారుడు గోకం శివ కృష్ణ (25) వృత్తి కార్ డ్రైవర్, కురుమన్న బావమరిది అయిన రామాం జనే యులు ఇంటిపక్కనే ఉంటున్నారు. కుటుంబ విషయాల కారణంగా ఇద్దరికీ గొడవజరిగి పెద్ద కొడుకు శివకృష్ణను తండ్రి మంగళవారం మందలించాడు. బుధవారం శివకృష్ణ ఉదయం ఇంటి నుంచి పొలానికి వెళుతున్నానని చెప్పి వెళ్లాడని తెలిపారు. కొంతసమయం తర్వాత చిన్న కుమారుడు మురళి పొలం దగ్గరికి వెళ్లి చూడగా ఉరేసుకుని కనిపించాడు. ఈ విషయాన్ని తల్లిదండ్రులకు వివరించగా ఆయన్ని జిల్లా ఆసుపత్రికి తీసుకువచ్చారు స్థానిక డాక్టర్లు పరిశీలించి చనిపోయాడని నిర్ధారించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి విచారణ చేపడ్తామని ఎస్సై తెలిపారు

ఆర్థికసాయం

వీపనగండ్ల : అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన బాధిత కుటుంబానికి ఇంద్రకంటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం ఆర్థికసాయం అందజేశారు.మండలంలోని సంగినేని పల్లి గ్రామానికి చెందిన మీసాల పుష్ప(43) ఇటీవల వారంరోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది.బాధిత కుటుంబానికి ఇంద్రకంటి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,ఎంపీ టీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఇంద్రకంటి వెంకటేష్ పంపించిన రూ.5000లనుఇంద్రకంటి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఇంద్ర కంటి శేఖర్ బాధిత కుటుంబసభ్యుడు మీసాల మోహన్‌కు అంద జేశారు. కార్యక్రమంలో మీసాలకురుమయ్య, నాగరాజు,రాజు, చిన్నయ్య పాల్గొన్నారు.

సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

- ఇన్చార్జి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్
- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నవతెలంగాణ – వనపరి/ వనపర్తిరూరల్/ ఆత్మకూర్/ కొత్తకోట/ పానగల్ :

మహిళలు అన్ని రంగాల్లో రాణించి సమాజాభివృద్ధికి కృషి చేయాలని వనపర్తి జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఐడీఓసీ మందిరంలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఎస్పీ రక్షిత కే. మూర్తి తో కలిసి జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుకు దూసుకెళ్లాలని అన్నారు. జిల్లా అభివృద్ధిలో మహిళలది కీలక పాత్ర ఉందన్నారు. మహిళలకు సమాన హక్కులు కల్పించాలని కోరారు. ఆడపిల్లలను చదివించి ఉన్నత శిఖరాలు చేరేలా తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. మహిళల విద్యకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెలిపారు. ఎస్పీ రక్షిత మూర్తి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజునే కాకుండా ప్రతిరోజు మహిళలు వారి అభివృద్ధిని గుర్తు చేసుకోవాలన్నారు. మహిళలు తలచుకుంటే సాధించలేనిదేదీ లేదని, ప్రతి మహిళ సమాజాన్ని నడిపించే శక్తిగా ఎదగాలన్నారు. వనపర్తి జిల్లా అభివృద్ధిలో మహిళలు ముందంజలో ఉండాలని ఎస్పీ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీడబ్ల్యూసీ అలివేలమ్మ మాట్లా డుతూ స్త్రీలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఆకాంక్షించారు. ఎక్కడ మహిళలు గౌరవించబడతారో అక్కడ అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.ఎస్‌డబ్ల్యూఓ నిషిత మాట్లా డుతూ ప్రతి మహిళ విజయం వెనుక భర్త సహకారం ఉంటుందని అన్నారు. మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి శాయశక్తుల కృషి చేయాలన్నారు. మహిళలకు 33 శాతం నుంచి 50శాతం వరకు రిజర్వేషన్ కల్పించేలా సమిష్టిగా కృషి చేయాలన్నారు. డీఆర్‌డీఓ నరసింహులు మాట్లాడుతూ ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ఒక మహిళ చదువుకుంటే ఆ కుటు ంబం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఆర్డీవో పద్మావతి మాట్లాడుతూ ప్రతి ఆరునెలలకు ఒకసారి మహి ళలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం సమాజం ఆరోగ్య ంగా ఉంటుందని సూచించారు. అనంతరం ఉత్తమ ఉద్యోగులకు కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా సర్టిఫికేట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, జెడ్పీ సీఈవో, డీ డబ్ల్యూఓ రామ్‌మహేశ్వర్ రెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఆధ్వర్యంలో ..

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ మహిళా విభాగం ఆధ్వర్యంలో టీఎస్ యూటీఎఫ్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కోసి, స్వీట్లు పంచుకున్నారు.కార్యక్రమంలోజిల్లాఉపాధ్యక్షురాలు కే.జ్యోతి, మహిళా నాయకురాలు కమల, చెన్నమ్మ, నూర్జా హాస్, సుజాత,ఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్.రవిప్రసాద్‌గౌడ్, డీ కృష్ణయ్య కోశాధికారి హమీద్, బీ. వెంకటేష్, తిమ్మప్ప , తాజుద్దీన్ పాల్గొన్నారు.

మహిళల శ్రమకు గుర్తింపుని ఇవ్వాలి

సమాజంలో మనుషులతో సమానంగా పనిచేస్తున్న మహిళల శ్రమకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన గుర్తింపునివ్వాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ – ఐద్వా– తెలంగాణ రైతు సంఘం –తెలంగాణ గిరిజన సంఘం– డీవైఎఫ్ఐ నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1910 లో శ్రమకు తగ్గ వేతనం కావాలని, ఆనాటి మహిళలు పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్మించారన్నారు. ప్రాణాలకు తెగించి, కాల్పులకు గురై 110 మంది మహిళలు చనిపోయారని గుర్తు చేశారు. 1911 నుంచి క్లారా జెట్ కిన్ నాయకత్వంలో ప్రపంచమంతా మహిళలు అంతా ఏకంకావాలని సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారన్నారు. ఇతర దేశాలకు విస్తరించిన మహిళ చైతన్యం 1911 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. నాటి నుండి నేటి వరకు ప్రభుత్వాలు– పాలక పార్టీలు వీటిని అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని వేడుకగా మాత్రమే జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల పైన హింస పసిపిల్లల పైన హింస అరికట్టాలని ,ఈ మహిళా సదస్సు డిమాండ్ చేసిందన్నారు. శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలని, సమాన కూలి ఇవ్వాలన్నారు. స్కీం వర్కర్లుగా పనిచేస్తున్న మహిళలు ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ 45 ,46 సమావేశం సందర్భంగా కార్మికులుగా గుర్తిస్తామన్నారని, కానీ నేటికీ గుర్తించలేదస్కీంర్క. వర్కర్లను కార్మికులకు గుర్తించాలని, అంగన్వాడి వ్యవస్థను రద్దు చేసే నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కావాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి శారద అధ్యక్షత వహించి నడిపారు.సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ.లక్ష్మీ, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి ,తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్‌యూనియన్ జిల్లా కార్యదర్శి నారాయణమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు బీ కవిత, జిల్లా నాయకులు జ్యోతి, సుమతి, తెలంగాణ ఆశా వర్కర్స్ జిల్లా అధ్యక్షులు బుచ్చమ్మ, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి బాల్యా నాయక్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ , డివైఎఫ్ఐ జిల్లా కో– కన్వీనర్ జి. మహేష్ ప్రసంగించారు.

వనపర్తి రూరల్ : జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల నుంచి ఎస్పీ కార్యాలయం వరకు జిల్లా పోలీస్ శాఖ తరపున 2కేరన్ విజయవంతంగా నిర్వహించారు ఈ కార్యక్ర మాన్ని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఎస్పీ రక్షిత కే మూర్తి జండా ఊపి ప్రారంభించారు . ఈ సందర్భంగా వారు జిల్లా ప్రజలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలకు నిత్యం అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. మహిళలు సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కలిగి జాగ్రత్తగా ఉండాలని అన్నారు. జిల్లాలోని మహిళలకు ఏ సమస్య వచ్చిన పరిష్కరించడానికి ఎస్పీగా మహిళాధికారిగా ఉండడం అదృష్టంగా భావించవచ్చని అన్నారు. మహిళల సమస్యల పరిష్కారం కోసం 24 గంటలు అందుబాటులో ఉంటామని అన్నారు. జిల్లా పోలీస్ షీ టీంను మరింత బలోపేతం చేస్తామని ,మహిళలు తమ సమస్యను చెప్పుకోవడానికి ఎప్పుడైనా రావచ్చు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి జానకి, అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్,సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారి నుషిత ,డాక్టర్ షహనాజ్ మహిళల హక్కులపై మహిళల అభివృద్ధిపై మాట్లాడారు. పురుషులతో పాటు మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగేందర్ గౌడ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రక్షితకే మూర్తి కలిసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బహుజన ఐక్యవేదిక అధ్యక్షుడు అనిల్ కుమార్, లచ్చ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

ఆత్మకూర్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆత్మకూరు మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్ మాట్లాడుతూ .. శాస్త్రసాంకేతిక , సమాచార రంగాల్లో రాణిస్తున్న మహిళల విజయాలను గుర్తిస్తూ గౌరవిస్తూ వాళ్ల అభ్యున్నతికి అందరూ కృషి చేయాలని కోరారు. . అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెపారు. అనంతరం మహిళలను సన్మానించి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, కమిషనర్ రమేష్ , కౌన్సిలర్లు మహేశ్వరి , యాదమ్మ , నాగలక్ష్మి పాల్గొన్నారు.

ఖానాపురంలో..

ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు ఖానాపురం గ్రామంలో కౌన్సిలర్ చెన్నయ్య పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను సన్మానించడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘం సభ్యులను, తల్లిదండ్రులు లేని పిల్లలకు బాగోగులు చూ స్తున్న మహిళలను ,అంగన్వాడీ టీచర్,ఆశ కార్యకర్తలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సభ్యులు చంద్రన్న గౌడ్, వెంకటేష్‌గౌడ్, వేణుగోపాల్, పెద్ద మల్లేష్ , యువకులు కే. మహేందర్ కే.రాజు కే చేన్నయ్య , మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

వనితాక్లబ్ ఆధ్వర్యంలో

వనితా క్లబ్ ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఆర్యవైశ్య మహిళలు వినోద కార్యక్రమాలు, మాజీఅధ్యక్షురాలిని సన్మానించారు. కన్యకా పరమేశ్వరి ఆలయపూజారి భార్య ప్రతిభ తిరుమల రావ్‌ను సన్మానించి చీరను అందజేశారు.పోటీలో గెలు పొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ అధ్యక్షులు సూరంపల్లి నవీన్ కుమార్, వాసవీ క్లబ్ అధ్యక్షురాలు సూరంపల్లి వీణశ్రీ, సెక్రటరీ రాముని అర్చన, కోశాధికారిప్రొద్దుటూరు సుమశ్రీ, గాయిత్రి , ఆర్య వైశ్యసంఘ అధ్యక్షులువంగ బాలకృష్ణ, మహిళా అధ్యక్షురాలు కల్వ పావని, సభ్యులుపాల్గొన్నారు.

కొత్తకోట : కొత్తకోటలో అంబేద్కర్ విగ్రహం వద్ద పూసలు విక్రయించే మహిళలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి , సీడీసీ మాజీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పీ. కృష్ణ రెడ్డి, సలీం ఖాన్, మాజీ విండో డైరెక్టర్ గుంత రమణ, జె.కె ప్రసాద్, ప్రచార కార్యదర్శి పీ.మొహన్‌రెడ్డి, దామోదర్ రెడ్డి, కుర్వయ్య, ఆనందం, మోగిలన్న, కృష్ణయ్య రాములు, మహేష్ పాల్గొన్నారు. వాసవీ భవనం లక్డికాపూల్, హైదరాబాదులో నిర్వహించిన వేడుకల్లో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కొత్తకోట ఎంపీపీ గుంత మౌనిక కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

పానగల్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఏం బాల్యానాయక్, ఐద్వామహిళా సంఘం వనపర్తి జిల్లా సహాయ కార్యదర్శి సాయిలీలలు కోరారు. గురువారం పానగల్ మండలం తెల్లరాళ్లపల్లి తండాలో ఐద్వ మహిళా సంఘం తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల హక్కులను కాలరా స్తున్నాయన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో బీజేపీ ప్రభుత్వం విఫలమైందన్నారు. మహిళల సమస్యల సాధనకై ఉద్యమించాలన్నారు. తెల్ల రాళ్లపల్లి తండాగ్రామ సర్పంచ్ శాంతమ్మను మహిళలు సన్మాని ంచారు. ఐద్వా మహిళా సంఘంగ్రామకార్యదర్శి అనిత , మహిళా సమా ఖ్య సభ్యులు శాం తమ్మ, సాలమ్మసీతమ్మ, నీలమ్మ పాల్గొన్నారు.



వనపర్తిలో..



వనపర్తిరూరల్



వనపర్తిలో..



వనపర్తిలో..



కొత్తకోటలో..



పాన్‌గల్‌లో..



ఆత్మకూరులో..

మోటర్ల దొంగల పట్టివేత : సీఐ



పెబ్బేరు : ఆర్థిక పరిస్థితులు, జల్సాలకు అలవాటు పడిన ముగ్గురు యువకులు దొంతనాన్ని వృత్తిగా మార్చుకున్నారు. రైతులు పొలాల వద్ద, జూరాల కాలువల వద్ద ఏర్పాటు చేసుకున్న మోటర్లను ఎత్తుకెళ్లి సొమ్ము చేసుకోవాలనుకున్నారు. వాహనాల తనిఖీలో పెబ్బేరులో పోలీసులకు చిక్కారు. ఈ సందర్భంగా కొత్తకోట సీఐ శ్రీనివాస్ రెడ్డి ఎస్సై జగదీశ్వర్ రెడ్డితో కలిసి పెబ్బేరు పీఎస్‌లో వివరాలను వెల్లడించారు. పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామానికి చెందిన బోయ సురేష్, మరో మైనర్, గద్వాల జిల్లా మల్దకల్ మండలం దాసరిపల్లి గ్రామానికి చెందిన తొండ మహేష్‌లు 15 రోజులుగా 17 మోటార్ల దొంగతనాలకు పాల్పడినట్లు పేర్కొన్నారు. వాటివిలువ మొత్తం రూ. 2.35 లక్షలు ఉంటుంది. గత నెలలో పెబ్బేరు మండలం బునియాదిపూర్ శివారులో పెబ్బేరు వెళ్లే రోడ్డలో జూరాల పిల్ల కాలువ వద్ద రైతులు ఏర్పాటు చేసుకున్న 2 మోటార్లు, చిన్నంబావి మండలం వెలగొండ గ్రామ శివారులోని గుట్ట దగ్గర కాలువపై ఒకే చోట 5 మోటర్లను దొంగిలించి సురేష్ కు చెందిన ఆటోలో గుమ్మడం గ్రామంలోని వారి ఇటి వద్ద ముళ్లపొదల్లో దాస్తున్నట్లు తెలిపారని పేర్కొన్నారు. అదేవిధంగా శ్రీరంగాపూర్ మండలం నాగసానిపల్లి గ్రామంలో వెంకటాపూర్ వెళ్లే రోడ్డు పక్కన జూరాల పెద్ద కాలువపై 2 మోటర్లు, వేంక టాపూర్ గ్రామంలో శ్రీరంగాపూర్ వెళ్లే దారిలో జూరాల చిన్న కాలువపై ఉన్న 3 మోటర్లు, పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి గ్రామంలో బూడిదపాడు వెళ్లే దారిలో బావుల వద్ద 3 మోటర్లు, బూడిదపాడు గ్రామ శివారులో వాగుపై 2 మోటర్లను దొంగిలించినట్లు వివరించారు. పూర్తిగా మోటర్లతో అమ్మితే ఎవరికైనా అనుమానం వస్తుందని, వాటిని విడి భాగాలు చేసి అమ్మాలనే ఉద్దేశంతో వెంకటాపూర్ శివారులో చోరీ చేసిన 3 మోటర్లను ముందుగా గుమ్మడంలో సుత్తెతో పగులకొట్టి విడి భాగాలు చేసి కరెంటు తీగలు వేరు చేసి వాటిని పాత ఇనుము దుకాణంలో విక్రయించేందుకు బుధవారం పెబ్బేరుకు తీసుకువస్తుండగా పెబ్బేరు పట్టణంలోని కొల్లాపూర్ చౌరస్తా వద్ద పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా ఆటోను ఆపి నిందితులను వివరాలు అడగగా వారు సరైన సమాధానం చెప్పలేదు. దీంతో అనుమానం వచ్చిన పోలీసులు వారిని స్టేషన్ కు తరలించి విచారించగా వారు చేసిన దొంగిలించిన మిగతా మోటర్ల వివరాలనూ తెలపడంతో వారి స్థావరానికి వెళ్లి మిగతా అన్ని మోటార్లను రికవరీ చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామని సీఐ చెప్పారు. రైతులు గస్తీ దళాలను ఏర్పాటు చేసుకొని పొలం పను అవగానే తమ మోటర్లను భద్రపరుచువాలని సూచించారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కొత్తకోట : కొత్తకోట మున్సిపాలిటీ 15వ వార్డుకు చెందిన ఎండీ వహీద్ పెద్దమందడి మండలం అల్వాల గ్రామం నుంచి వంట పని ముగించుకుని టీవీఎస్‌పై కొత్తకోటకు వస్తుండగా మోజర్ల వద్ద ఇసుక ట్రాక్టర్ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసు కున్న రోష్నీ ట్రస్ట్ అధ్యక్షులు న్యాయవాది అలీమ్ ట్రస్ట్ తరఫున వా రిపై ఆధారపడిన కుటుంబసభ్యులకు రూ.2వేల ఆర్థికసాయం చేశారు. కార్యక్ర మంలో మున్సిపల్ కౌన్సిలర్ ఖాజా మైనోద్దీన్, కో ఆప్షన్ సభ్యులు వసీం ఖాన్, మాజీ వార్డు సభ్యులు రజియొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
నాగర్‌కర్నూలు
3
గురువారం 9 మార్చి 2023

కఠినంగా శిక్షించాలి



నవతెలంగాణ- అచ్చంపేట

అమ్రాబాద్ మండలం మన్ననూరులోని గురుకుల పాఠశాల తరగతి గదిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న నిఖిత చావుకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. బుధవారం మన్ననూరులోని శ్రీశైలం హైదరాబాద్ హైవే పై న్యాయం కోసం శాంతి యుతం నిరసన చేస్తున్న ఎన్ఎస్‌యుఐ నాయకులపై లాఠీఛార్జ్ చేసిన పోలీసులు తీరుకు నిరసనగా కాంగ్రెస్ అధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రిన్సిపాల్ వెంటనే సస్పెండ్ చెయాలని డిమాండ్ చేశారు. అచ్చంపేట ప్రభుత్వ బాలుర రెసిడెన్షియల్ వసతి గృహంలో విద్యార్థులు జూనియర్ సూర్యకి ర్యాగింగ్ చేసుకొని గంటల తరబడి చిత్రహింసలకు గురి చేసిన సంఘటన మర్చిపోకముందే మళ్లీ మున్నూరులో బాలిక ఏడో తరగతి చదువుతున్న బాలిక ఏమి ఇబ్బందితో ఆత్మహత్య చేసుకున్నది.. ఆత్మహత్యనా లేక హత్యానా...! అనేది అర్థం కాని పరిస్థితి ఉందన్నారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అమ్రాబాద్ ఎంపీపీ శ్రీనివాసులు, మల్లికార్జున్, రామనాథం, అంతటి మల్లేష్, అజయ్‌యాదవ్ పాల్గొన్నారు.

సమసమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకం



నవతెలంగాణ- కందనూలు

నవభారత నిర్మాణం, సమ సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని ప్రతి జర్నలిస్టులు ప్రజాపక్షాన ఉండి ప్రజల సమస్యను వెలికి తీయాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జెట్టి ధర్మరాజు అన్నాడు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా లో దళిత జర్నలిస్టుల ఫోరం 2023 సంవత్సరం నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జెట్టి ధర్మరాజు హాజరై మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజాన్ని రూపుమాపడంలో కీలకపాత్ర ఉంటుందని ప్రతి జర్నలిస్టు ప్రతిపక్ష పాత్ర పోషించి ఎప్పటికప్పుడు ప్రజా సంక్షేమ పథకాలను గాని సమస్యలను తెలియజేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ప్రతిపక్ష పాత్ర ఉండాలని ఆయన సూచించారు.

పోరాట ఫలితమే మహిళలకు ప్రభుత్వఫలాలు



నవతెలంగాణ- బిజినేపల్లి

సావిత్రీబాయి పూలే, రమాదేవి అంబేద్కర్ వంటి మహిళామణుల పోరాటాల ఫలితంగానే నేడు మహిళలకు ఉన్నత విద్య, ఉద్యోగాలలో సమాన ప్రాతినిధ్యం వంటి ఫలాలు అందుతున్నాయని పాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్ అన్నారు. బుధవారం ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని సాయిన్‌పల్లిలో సర్పంచ్ మస్యూరి అవంతి ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాల మహోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పెబ్బేటి మల్లికార్జున్ మాట్లాడుతూ.. గర్భిణులకు సీమంతం చేయడం అద్భుతమని, ఎక్కడా ఎవరూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టలేదని, ఈ కార్యక్రమాన్ని చేపట్టిన సర్పంచ్‌కు అభినందనలు తెలిపారు. సర్పంచ్ మస్యూరి అవంతి మాట్లాడుతూ.. మహిళలు ఆర్థిక సామాజిక రాజకీయ రంగాల్లో చైతన్యవంతులైనప్పుడే సమాజాభివృద్ధి మహిళా సాధికారత జరుగుతుందని అన్నారు. గర్భిణులకు హిళలు ఆరోగ్యవంతమైన మాతృత్వాన్ని పొందాల ని, పుట్టబోయేబిడ్డ ఆరోగ్యంగా ఉండడం కోసం తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ భర్త మస్యూరిశంకర్, ఆశా కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షుడు

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

అచ్చంపేట పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని మాజీ ఎమ్మెల్యే, జిల్లా డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ బుధవారం సందర్శించి అక్కడ ఉన్నటువంటి రోగులకు అందుతున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రిలో సరిపడా వైద్యులు, మందుల వివరాలను అక్కడ ఉన్నటువంటి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన

నవతెలంగాణ - తిమ్మాజీపేట

మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పై ఎంపీఓ బ్రహ్మాచారి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలు అపరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే బయోడిగ్రేడ్‌అబ్లే ప్యాడ్స్ ఉపయోగిం చవచ్చు అని వాటిని కాటన్ బట్టతో వాడొచ్చని తిరిగి వాటిని శుభ్రంగా ఉతికి మరల ఉపయోగిం చుకోవచ్చు తెలిపారు. ఆడపిల్లలు బలంగా ఉండడానికి బలవర్ధక ఆహారమైన నువ్వుల పట్టీలు, ఆకు కూరలు, బెండకాయలు క్రమంగ ఆహారంలో తీసుకొని రక్త హీనత నుండి కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఎం జిల్లా కో -ఆర్డినేటర్ ఉషన్న, ప్రధానోపాధ్యాయులు జయవర్ధన్, శేఖర్ తదితరులు ఉన్నారు.

దళితులపై దాడులు.. ఇరువర్గాలపై కేసులు

నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో కులం పేరుతో దూషణలు చేస్తూ దళితులపై విచక్షణ రహితంగా దాడి చేసిన సంఘటన బుధవారం చోటుచేసుకుందని బాధితులు గువ్వ జగన్, వంశీలు ఆరోపించారు. మంగళవారం హెూలీ పండుగ కావడంతో ఇరు వర్గాల మధ్య వచ్చిన విభేదాలు.. బుధవారం దళితుల ఇళ్ల పైకి వెళ్లి దాడి చేసే వరకు వచ్చాయని.. రాంరెడ్డి పల్లిలో ఉద్రిక్తత నెలకొందని దళితులు ఊరుకొండ పోలీస్ స్టేషన్ ముందు వాపోయారు. ఈ సంఘటనపై దళిత సంఘాల నాయకులు వీరస్వామి, కొమ్ము శ్రీను తదితరులు బాధితులను పరామర్శించి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై లక్ష్మణ్, సీఐ సైదులు, డీఎస్పీలతో మాట్లాడి దళితులకు న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకొని ఇరు వర్గాలను శాంతింపజేసి విచారణ జరిపినట్లు తెలిపారు. ఈ సంఘటనలపై ఇరు వర్గాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇరువర్గాల పై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై లక్ష్మణ్ నాయక్ తెలిపారు.

ఆలయ అభివృద్ధికి 40వేల ఆర్థిక సాయం..

నవతెలంగాణ - ఊరుకొండ

మండల పరిధిలోని బొమ్మరాజుపల్లి గ్రామంలోని చెన్నయ్య గుట్టపై ఉన్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం అభివృద్ధి మరియు విగ్రహం కోసం బొమ్మరాజుపల్లి గ్రామానికి చెందిన ఇందిరమ్మ కూతురు జడ్చర్లకు చెందిన సంధ్య అమర్ నాథ్ రెడ్డి దంపతులు రూ.40వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు మండల వెంకటేష్, తిరుపతి రెడ్డి, శ్రీనివాస రెడ్డి, భాస్కర్ రెడ్డి, విజయ్ యాదవ్ తదతరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



కందనూలులో..

నవతెలంగాణ -కందనూలు

స్త్రీ పురుషుల సమానత్వం అనేది ఇంటి నుంచే ప్రతి తల్లి తమ పిల్లల పట్ల చూపించాలని అప్పుడే సమాజంలో మహిళా సాధికారత సాధిస్తుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీని యర్ సివిల్ జడ్జి సబితా సూచించారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక సుఖజీవన్‌రెడ్డి ఫంక్షన్‌హాల్లో జరిగిన వేడుకకు అదనపు కలెక్టర్ మోతిలాల్‌తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమాజంలో తాను ఏదైనా సాధించగలననే ధైర్యం ప్రతి స్త్రీలో ఉన్నప్పుడే సమానత్వం వస్తుందన్నారు. అప్పుడే సమాజంలో స్త్రీలపై జరుగుతున్న అఘాయిత్యాలకు అడ్డుకట్ట వేయవచ్చన్నారు. అప్పుడు ఏ చట్టా లు అవసరం లేదని తెలిపారు. కుటుంబంలో మహిళ విద్యావంతురాలు అయితే ఆ కుటుంబం మొత్తం విద్యావంతులు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆదనపు కలెక్టర్ మోతిలాల్ మాట్లాడుతూ.. ఎవరి ఇంట్లో అయితే అధికారం మహిళల చేతిలో ఉంటుందో ఆ ఇల్లు సుఖ సంతోషాలతో ఉంటుంద న్నారు. మహిళలు ఏ ఒక్క రంగంలో కాకుండా అన్ని రంగాల్లో విశేషంగా రాణిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జూనియ ర్ సివిల్ జడ్జి స్వరూప మాట్లాడుతూ.. రాజ్యాంగం ద్వారా కల్పించిన అన్ని హక్కు లను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీడీ డీఆర్‌డీవో నర్సింగ్‌రావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. రమేష్, డీపీవో కృష్ణ, డెప్యూటీ సీఈవో భాగ్యలక్ష్మి, మార్కెటింగ్ అధికారిణి బాలామణి, సఖి సెంటర్ కో-ఆర్డినెటర్ సునీత, పబ్లిక్ ప్రాసిక్యూటర్ భవాని, మహిళా సర్పంచులు, మహిళసమాఖ్య అధ్యక్షులు, అంగన్వాడీ, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

కందనూలు: జిల్లా బీసీ సంక్షేమ బాలికల హాస్టల్‌లో బుధవారం మహిళా దినోత్సవాన్ని జాతీయ మహిళా సమాఖ్య ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సదస్సుకు కె, వెంకటమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా ఆర్ ఇందిరమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ.. మహిళలు కూడా పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నప్పటికీ ఆయా రంగా ల్లో కూడా ఎక్కడో ఒకచోట అణిచివేతకు గురవుతున్నట్లు గుర్తు చేశారు. అదేవి ధంగా వివిధ విభాగాలలో 2022 -23 ఆర్థిక సంవత్సరానికి ఉత్తమ ప్రతిభ కనబర్చిన మండల మహిళా సమాఖ్యలకు మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం డీఆర్డీవో నర్సింగరావు అవార్డులు అందజేశారు. జిల్లా కేంద్రంలోని సుఖజీవన్ రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో అవార్డులు అందజేశారు. అదేవిధంగా మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగస్తుల జిల్లా సంఘం కార్యాలయం రాధాకృష్ణ సేవా సదనం ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయునులు కేఎల్ కమలమ్మ, స్వర్ణలత, సుగుణమ్మ, యశోదలతోపాటు రిటైర్డ్ ఎంపీడీవో సువర్ణను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్, భారత జాతీయ మహిళా సమాఖ్య ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు మారేడు అనూష, జిల్లా సభ్యులు పద్మ, అనిత, కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, సంఘ బాధ్యులు శ్రీనివాసులు, కృష్ణయ్య, వెంకట శెట్టి, పాండు, బాలస్వామి, పాండురంగయ్య ప్రభాకర్, రాములు పాల్గొన్నారు.

తెలకపల్లి : సమానత్వ సాధన కోసం మహిళలు ఐక్య పోరాటాలు నిర్వహించాలని మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కందికొండ గీత అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని మహిళ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు పాల్గొని వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్న సమానత్వంలో వెనుక వెనకబాటుకు గురవుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో మహిళలు సమానత్వం కోసం ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని కోరారు. అదేవిధంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని డాక్టర్ వై వీ చలం అన్నారు. బుధవారం మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలోని శివగంగ ఫంక్షన్ హాల్లో అంగన్వాడీ ఉపాధ్యాయుల సన్మాన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీలను, 35మంది అంగన్వాడీ ఉపాధ్యా యులను, సిబ్బందిని ఘనంగా వారు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మమ్మ సిఐటియు మండల కార్యదర్శి డి చంద్రకళ, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోపాసులక్ష్మణ్, మండల నాయకులు విజయగౌడ్, జైరాబేగం, ప్రభావతమ్మ, డాక్టర్ వైవీ చలంతోపాటు ఎంపీటీసీ లక్ష్మమ్మ సీపీఎం జిల్లా నాయ కులు గోపాసులక్ష్మణ్, ఏం విజయ్‌గౌడ్, డి చంద్రకళ, రమేష్‌నాయక్ పాల్గొన్నారు

బిజినేపల్లి: మండల మత్స్య మహిళా సహకార సంఘాల ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తుమ్మల అల్లోజీ మాట్లాడుతూ.. అన్నిరంగాల్లో మహిళలు ఆర్థిక, రాజకీయ, సామాజిక సాధనలో ముందు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల మత్స్య సహకార సంఘాల మండల అధ్యక్షుడు గూళ్ల హరికృష్ణ ముదిరాజ్, కార్యదర్శి గొడుగు సహదేవుడు, మండల ప్రధాన కార్యదర్శి యానమోని తిరుపతయ్య, చిరంజీవి ముదిరాజ్, మండల మత్స్య సహకార మహిళా అధ్యక్షురాలు సరస్వతి, గంగానమోని, సర్పంచ్ మాధవి, రమ, చిట్టెమ్మ, వరలక్ష్మి, నీలమ్మ, తిరుపతమ్మ శశిరేఖ, అనిత, సుగుణమ్మ, లక్ష్మీదేవి, బంగారమ్మ పాల్గొన్నారు.

తాడూర్ : మండలంలోని మహిళా దినోత్సవాన్ని వేడుకలను బుధవారం మండల మహిళా సమఖ్యా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం తిరుపతయ్య, మహిళా మండలి అధ్యక్షురాలు మాట్లాడుతూ.. మహిళా అన్నిరంగాల్లో దూసుకు పోతుందని అన్నారు. మహిళా చట్టాలను కఠినంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీసీలు, బుక్ కిపర్, మహిళ తదితరులు పాల్గొన్నారు.

వంగూరు : మహిళలు పురుషులతో సమానంగా పోటీపడుతూ అన్ని రంగాల్లో రాణిస్తున్నారని కల్వకుర్తి తాలూకా ఫొటోగ్రాఫర్ అధ్యక్షుడు రంగినేని రవి అన్నారు. బుధవారం మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఫొటోగ్రాఫర్‌కు ఘనం గా సన్మానం చేశారు. రమేష్, అనిల్‌గౌడ్, కొండలు పరమేశ్, భీమయ్య గణేశ్, నరేష్, రమేష్, విష్ణు, నవీన్, అజయ్, సురేష్ తదితరులు ఉన్నారు.

పెంట్లవెల్లి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం యూనియన్ బ్యాంక్ వారు ఓ నిరుపేద విద్యార్థిని దత్తత తీసుకుని ఔదా ర్యాన్ని చాటుకుంది. నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సావాన్ని బ్యాంకు అధికారులు, సిబ్బంది ఘనంగా నిర్వహించారు. యూనియన్ బ్యాంక్ మేనేజర్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి ఒకరినొకరు స్వీట్లు పంచుకుని సంబురాలు చేసుకు న్నారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ.. మహిళాలని పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని ఆయన అన్నారు. యూనియన్ బ్యాంక్ హెడ్ ఆఫీస్ ఆదేశాల మేరకు పేద కుటుంబమైన పెంట్లవెల్లికి చెందిన ఎండీ.సైదుద్దీన్ కుమార్తె ఎండీ.అశ్వియాను యూనియన్ శాఖ దత్తత తీసుకుంది. ఈ విద్యార్థిని ఐదో తరగతి చదువుతోంది. ఈ విద్యార్థిని ఉన్నత చదువుకు అయ్యే ఖర్చంతా మరియు పెళ్లి వరకు తమ బ్యాంకే భరిస్తుందని మేనేజర్ తెలిపారు. అనంతరం రూ.330తో ఇన్సూరెన్స్ చేసిన ఓ వ్యక్తి మరణించడంతో ఆ బాధిత కుటుంబ సభ్యులకు రూ.2 లక్షల బీమాను చెక్‌ను అందజేశారు. ఇన్సూరెన్స్ పొందిన రామ లక్ష్మమ్మ, గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు సువర్ణమ్మకు పూలమాలలు వేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

అచ్చంపేట : మహిళా చైతన్యం ప్రపంచాన్ని వెలుగులు నింపుతుందని జీబీఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ శ్రీమతి గువ్వల అమల అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జీబీఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలోని సత్యలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో మహిళ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మహిళల అభివృద్ధి నిజమైన సమాజ అభివృద్ధి అని, స్త్రీ లేని ఇల్లు లేదు స్త్రీ లేని గడప లేదన్నారు. వ్యవస్థకు మూలం స్త్రీ ఒక ఆధారం అని పేర్కొన్నారు. వ్యవసాయంలో రాణిస్తున్న మహిళ రైతులను శాలువాతో వారు సత్కరించారు. అనంతరం మహిళలు అందరు కలిసి జీబీఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ శ్రీమతి గువ్వల అమల ను ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ విప్,భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు మాట్లాడుతూ.. అమహిళమణులు అభివృద్ధిలో దూసుకుపోతున్నారని, మహిళలు అన్ని రంగాలలో వ్యవసాయం, ఉద్యోగాలు, పరిశ్రమలు అనేక రంగాలలో ముందంజలో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్, ఎంపీపీలు శాంతాభాయి, అరుణ, భీమమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ అరుణ, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ శ్రీమతి శైలజ తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పోరాట దినంగా జరపాలని ఐద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఏ. నిర్మల డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ప్రగతి కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏ. నిర్మల, మహిళా సంఘం నాయకురాలు సైదమ్మ ఇరువురు మాట్లాడుతూ.. బాల్య దశలోనే ఎంతోమంది బాలికలు సమాజంలో అణిచివేతకు, దాడులకు, అత్యాచారాలకు గురవుతున్నారన్నారు. మహిళలు కూడా పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నప్పటికీ ఆయా రంగాల్లో కూడా ఎక్కడో ఒకచోట అణిచివేతకు గురవుతున్నట్లు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం నాయకురాలు రజిత, సైదమ్మ, పార్వతమ్మ జ్యోతి, రాజేశ్వరి, ప్రగతి కాలేజీ ప్రిన్సిపాల్ అశోక్, మల్లయ్య, అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి పార్వతమ్మ, సిఐటియు నాయకులు శివరాములు, ఎస్ మల్లేష్, విద్యార్థినిలు సంధ్య, షారోన్, రజిత పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది కార్యాలయంలో పనిచేస్తున్న భాగ్యమ్మ, రమీజా బేగంలను ఎంపీడీవో కృష్ణయ్య ఆధ్వర్యంలో గురువారం ఘనంగా శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్పి చంద్రశేఖర్ రెడ్డి ,సెకరెటరీలు లక్ష్మణ్ నాయక్, రవి కంప్యూటర్ ఆపరేటర్లు రవి, రాము, పర్వతాలు, చంద్రశేఖర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజీపేట: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న మండల మహిళా సమైక్య కార్యాలయంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవంని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపిఎం శ్రీహరి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పురోగమించినప్పుడే దేశాభివృద్ధి సంపూర్ణం అవుతుందని అన్నారు. విభిన్న రంగాల్లో మహిళలు సాధిస్తున్న అపూర్వ విజయాలు నారీశక్తిని చాటుతున్నారని కొనియాడారు. మహిళాశక్తిని చాటే దిశగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. సీసీలు యాదమ్మ తిరుపతమ్మ మంగమ్మ వెంకటేశ్వరమ్మ సమైక్య కార్యదర్శిలు మారు ఈసీ సభ్యులు పుష్పనిల తదితరులు పాల్గొన్నారు.



తాడూర్‌లో..



తెలకపల్లిలో..



కందనూలులో..



వంగూరులో..

తండాలపై ఎక్సైజ్ సిబ్బంది దాడులు

నవ తెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని మారేడుమాన్ దీన్నే తాండ, చంద్ర బండ తండాలలో బుధవారం మహబూబ్నగర్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, నాగర్ కర్నూల్ డీఎఫ్‌టీ అధికారులు, కొల్లాపూర్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారులు తాండాలపై దాడులు చేసినట్లు సీఐ ఏడుకొండలు తెలిపారు. ఈ దాడులలో నాటుసారా తయారీకి సంబంధించిన 600లీటర్ల బెల్లం పాకాన్ని ధ్వంసంచేసి, 10 లీటర్లనాటు సారాను స్వాధీనం పట్టుకున్నట్లు ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటు సారాకు సంబంధించిన వస్తువులను అమ్మిన లేదా నాటు సారాను తయారుచేసిన, దానిని విక్రయించిన ప్రభుత్వపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ దాడులలో మహబూబ్నగర్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి రఘునాథ్ రెడ్డి, ఎక్సైజ్ ఎస్సై రాజి, రవి, మమత, పద్మ, నారాయణ, తదితరులు సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.



ఐద్వా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



నవతెలంగాణ- కల్వకుర్తి

అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో బుధవారం కల్వకుర్తి పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ హరిలాల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఐద్వా నాయకురాలు గున్నమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, ఎల్ఐసి యూనియన్ నాయకులు లక్ష్మణాచారి, అశోక్, నిరంజనమ్మ, శ్రీనివాసులు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ- కల్వకుర్తి



ప్రజలపై పన్నుల భారం వేసి వచ్చిన ఆదాయం మొత్తం కాదని అంబానీలకు నరేంద్ర మోడీ ప్రభుత్వం దోచిపెడుతుందని ఏఐసిసి కార్యదర్శి వంశీచంద్‌రెడ్డి విమర్శించారు. బుధవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణంలో ని ఎస్బిఐ బ్యాంక్ ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన ఎనిమిది సంవత్సరాల కాలంలో లక్ష కోట్ల అప్పుచేసి దేశాన్ని అప్పుల వీధిలో నెట్టాడని మండిపడ్డారు. పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి పేద మధ్యతరగతి ప్రజలపై పన్నుల భారం మోపరని విమర్శించారు. నరేంద్ర మోడీకి పాలించే హక్కు లేదని విమర్శించారు. రాబోయే ఎన్నికలలో నరేంద్ర మోడీ ప్రభు త్వానికి ప్రజలు గోరి కడతారని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయకుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు మిరియాల శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మల్లేపల్లి జగన్, నాయకులు చంద్రకాంత్ రెడ్డి, పాండు రంగారెడ్డి నాని యాదవ్ షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

నిఖిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మన్ననూరు బాలికల గురుకుల పాఠశాలలో సోమవారం ఆత్మహత్య పాల్పడిన నిఖిత కుటుంబాన్ని, ఎంపీ రాములు మరియు బీఆర్ఎస్ నాయకులు బుధవారం పాఠశాల ఆవరణలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రాములు మాట్లాడుతూ విద్యార్థిని మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ - తిమ్మాజీపేట

పేద కుటుంబంలో ఆడబిడ్డ వివాహం జరుగుతుండడంతో తన వంతు సహాయంగా గ్రామానికి చెందిన మారేపల్లి సురేందర్ రెడ్డి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని వధువు కుటుంబ సభ్యులకు అందజేశారు. మండల పరిధిలోని చేగుంట గ్రామంలో గడ్డం వెంకటయ్య కూతురు వివాహం విషయాన్ని స్థానిక ఎంపీటీసీ సభ్యులు కిల్లె మల్లయ్య, చెన్నయ్యలు సురేందర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన వధువు కుటుంబానికి ఇచ్చి రావాలని పదివేలు నగదు పంపించారు. స్థానిక నాయకులు వెళ్లి వధువు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.

పంచాయతీ కార్మికుల వినతి

నవతెలంగాణ - తిమ్మాజీపేట

తాము ఉదయం నుండి రాత్రి వరకు పనులు చేస్తున్నామని ఒక్కరోజు కూడా మాకు సెలవు ఉండదా సార్ మాకు దయచేసి మా బాధ అర్థం చేసుకోండి అంటూ తిమ్మాజీపేటకు చెందిన గ్రామపంచాయతీ కార్మికులు అధికారుల వద్ద తమ గోడు వెళ్లబోసుకున్నారు. తిమ్మాజీపేటకు చెందిన జబ్బార్ అను కార్మికుడి నాయకత్వంలో గ్రామపంచాయతీ కార్మికులు బుధవారం ఎంపీడీ వో కార్యాలయానికి వెళ్లి సీనియర్ అసిస్టెంట్ రాఘవేందర్‌కు తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.

టీడీపీని బలోపేతం చేస్తాం

- నాగర్ కర్నూల్ పార్లమెంట్ అధ్యక్షుడు రాములు

నవతెలంగాణ -అచ్చంపేట

తెలుగుదేశం పార్టీని అచ్చంపేట నియోజకవర్గంలో బలోపేతం చేస్తా మని, కార్యకర్తల్లో పూర్వ వైభవాన్ని నెలకొల్పుతామని పార్లమెంటు అధ్యక్షుడు రాములు అన్నారు. బుధవారం మండలంలోని ఉప్పరపల్లి, అచ్చంపేట పట్ట ణంలోని వెంకటేశ్వర నగర్ కాలనీలో టీడీపీ చేపట్టిన ఇంటింటికి తెలుగు దేశం కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.. టీడీపీ హయంలో చేసిన అభివృద్ధి పనులు ఇంటింటికి తీసుకుపోవాలనే ప్రధాన లక్ష్యంతో ప్రజలకోసం ప్రగతి కోసం ఇంటింటికీ టీడీపీ అనే కార్యక్ర మం అమలు చేస్తున్నామ న్నారు. కేసీఆర్ ప్రభుత్వం మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల్లో నెట్టారని అన్నారు. దళితులను ముఖ్యమంత్రి చేస్తామని మోసం చేశారని తెలంగాణ రాష్ట్ర అన్నివర్గాల ప్రజలను ముఖ్యమంత్రి మోసం చేశారన్నారు. తెలుగుదేశం పార్టీ హైదరాబాదులో పుట్టిందని గుర్తు చేశారు. వచ్చె అసెంబ్లీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు బరిలో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంకట రమణ, మ ల్లేష్, సత్యనారాయణ, మల్లేష్‌బాబు నాయక్, రాజు, అల్లాజి ఉన్నారు.



ఆత్మస్థైర్యాన్ని నింపే బాధ్యత ఉపాధ్యాయులదే..

- డీఈవో డాక్టర్ గోవిందరాజులు

నవతెలంగాణ - తిమ్మాజీపేట

విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ యం. గోవిందరాజులు అన్నారు. బుధవారం మండలంలోని యుపిఎస్ మరికల్, తిమ్మాజిపేట ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాల కస్తూరిబా గాంధీ విద్యాలయం, ప్రాథమిక పాఠశాల ఎదిరేపల్లి ఆయన సందర్శించారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించి మహిళా ఉపాధ్యాయులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రపంచంలో నిజమైన హీరోలు విద్యార్థులే అని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరిని గౌరవించే విధంగా మానవ విలువలను పెంపొందించే దిశగా ఆలోచనలు చేయాలని, ఉపాధ్యాయులు ఆ దిశగా పనిచేయాలని ఆయన అన్నారు. ఆత్మస్థైర్యం నింపడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మహత్యా ధోరణిని వారు విడనాడేలా చేయవచ్చన్నారు. ఇటు కుటుంబానికి, అటు దేశానికి ప్రయోజకలుగా ఉండాల్సిన వారు అర్థంతరంగా జీవితాలను ముగించుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వీటికి గల కారణాలు ఏమో పరిశీలించి, ఆ కారణాలను సరిచేసి విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం నింపే మార్గలను అలోచించాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందన్నారు. ఈ తరం విద్యార్థులకు కావాల్సిన అంత ఆత్మస్థైర్యం వారి కుటుంబాల నుండి వారికి అందక పోయినప్పటికీ తరగతి గదిలో ప్రతి ఉపాధ్యాయుడు ప్రతి విద్యార్థితో మమేకమై మాట్లాడుతూ బోధనా పద్ధతులను అనుసరించాలన్నారు. సమాజానికి భవిష్యత్తు మూల స్తంభాలుగా భావించే భావించే విద్యార్థుల్లో తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఎందు కంటే కొంతమంది విద్యార్థులకు జీవితంలో నమ్మకంగా ఉండడానికి అధిక ప్రోత్సాహం అవసరం కాబట్టి తల్లిదండ్రులు తమ పాఠశాలలో చదివే విద్యార్థులను ఆత్మనూనత్త భావం లేకుండా ఆత్మస్థైర్యాన్ని నింపడానికి తరగతి గదిలో మరింత శ్రద్ధ అదనపు కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రానున్న పదవ తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించే దిశగా కలలు కంటూనే ఆ కలలను సహకారం చేసుకునేందుకు కృషి చేయాల్సిన అవసరం ప్రతి విద్యార్థి పై ఉందన్నారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. మరికల్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఆయనతోపాటు మండల విద్యాధికారి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



న్యాయ విజ్ఞాన సదస్సు



నారాయణపేట టౌన్ : పేట జిల్లాలో నాలుగో తేదీ నుంచి ఎనిమిదవ తేదీ వరకు జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డిస్ట్రిక్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమాలు బుధవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫీ మాట్లాడుతూ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మాయిలు శారీరక, మానసికంగా , ఆర్థికంగా బలపడాలని అన్నారు. ఈ మధ్య కాలంలో కేసులు చాలా నమోదవుతున్నాయని ఇంట్లో ఉన్న అత్త మామ, తోడ కోడలు చిన్నచిన్న వాటికి గొడవలు చేసుకొని భర్తలకు విడాకుల కోసం కోర్టు చుట్టూ తిరుగుతూ ఉన్నారన్నారు. కొన్ని సమస్యలు ఇంట్లో కూర్చొని పరిష్కరించు కోవాలని అన్నారు. గృహిణిలు ఇబ్బందులకు గురవుతున్న వారు గృహ నిర్బంధ చట్టం ద్వారా తగిన న్యాయం పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫీ ,జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జి జి. శ్రీనివాస్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఉమర్ ,అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జకియా సుల్తానా, బార్ అసోసియేషన్ అధ్యక్షులు దామోదర్ గౌడ్ ,ఉపాధ్యక్షులు నందు నామాజీ ,ఏజీపీ సతీష్ కుమార్ గౌడ్, పీపీ సురేష్ , న్యాయవాది నాగేశ్వరి, హాజమ్మ, మహిళ గ్రూప్ సభ్యులు, ప్యారా లీగల్ వాలంటీర్స్, మహిళలు పాల్గొన్నారు.

పేదలకు ఉచిత విద్య అందించాలి

గట్టు : పేదలకు ప్రభుత్వ, ప్రైవేట్ భాగ్యస్వామ్యంతో ఉచిత విద్య, వైద్యంఅందించాలని సాధన సమితి చేత అధ్యక్షుడు కిన్నెర సిద్దార్థ అన్నారు. బుధవారం మండలంలోని మాచర్లలో సమావేశం ఏర్పాటుచేసి గ్రామస్తులతో మాట్లాడుతూ..రాజ్యాంగం ప్రకారం దేశ ప్రజలకు అందరికీ ఉచిత విద్య, వైద్యం అందించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యవైద్యానికి బడ్జెట్ సమావేశంలో తక్కువ బడ్జెట్ కేటాయిస్తున్నారన్నారు. ప్రభుత్వ రంగంలో నాణ్యమైన విద్యనాణ్యమైన వైద్యం అందించకుండా చేస్తున్నారని అన్నారు. దీని ఆధారంగా గత్యంతరం లేక ప్రైవేట్ రంగాన్ని ఆశ్రమిస్తున్నట్లు తెలిపారు.దేశంలోని వెయ్యికి పైగా యూనివర్సిటీలు ఉన్న ప్రపంచంలో ర్యాంకింగ్లో వందలోపున్న ఒక్క యూనివర్సిటీ కూడా లేకపోవడం విడ్డూరమన్నారు. దీని కారణంగా నాణ్యమైన ఉచిత విద్యకోసం విద్యార్థులు 12 లక్షల మంది విదేశాలకు బాట పడుతున్నారన్నారు. ఎమ్మార్పీఎస్ పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలిపిన వారితోపాటు పాదయాత్ర చేస్తూ ఎమ్మార్పీఎస్ జిల్లా,మండలనాయకులను కాంగ్రెస్ గట్టు మండల అధ్యక్షుడు తుమ్మలపల్లి రవి నాయుడు సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మా ర్పీఎస్ నాయకులు రాజు, ఏసన్న, అశ్వ మారెప్ప కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నిషేధిత ఆజ్ఞల జారీ

మల్దకల్: శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా బుధవారం నుంచి ఏప్రిల్ 6 వరకు జిల్లా వ్యాప్తంగా నిషేధిత ఆజ్ఞలను జారీచేసినట్లు ఎస్పీ కె. సృజన ఒక ప్రకటనలో తెలిపారు. 1861పోలీస్ చట్టం రూల్ 30లోని నిబంధనల మేరకు నిషేధాజ్ఞల సమయంలో డీఎస్పీ లేదా ఎస్పీ అధికారి నుంచి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి బహిరంగ సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహిం చకూడదని ఎస్పీ పేర్కొన్నారు. అలాగే ఆయుధాలు,పేలుడు సామాగ్రి, కర్రలు వంటివి తీసుకు వెళ్లడం నిషేధమని, రోడ్లు, పబ్లిక్ స్థలాలలో ప్రజలకు ఇబ్బందులు కలిగించే, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించడం, సమూహాలుగా ఏర్ప డటం వంటివి నిషే ధం అని తెలిపారు. ఎవరై నాపై నిషేధాజ్ఞలను ఉల్లంఘిస్తే 1861 పోలీస్ చట్టం ప్రకా రం శిక్ష అర్హులవుతారని ఎస్పీ వెల్ల డించారు. అయితేపై నిషేధాజ్ఞల నుంచి విధులలో ఉన్న పోలీసు అధికా రులు, మిలిటరీలో పనిచేసేవారు,హెూంగార్డులు, ముందస్తు అనుమతి పొందిన అంతిమయాత్ర ర్యాలీలకు మినహాయింపు ఇచ్చినట్లు ఎస్పీ మేడం పేర్కొన్నారు. ఉత్తర్వులు బుధవారం నుంచి ఏప్రిల్ 6వ తేదీ వరకు సాయంత్రం 6 గంటల వరకు అమలులో ఉంటాయని ఎస్పీ వెల్లడించారు.

బాలికలకు ప్రతిభాపురస్కారాలు

ధరూరు : స్థానిక గద్వాల్ పట్టణంలోని న్యూ హిమాలయ ఫంక్షన్ హాల్ నందు కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో సీ ఎస్ ఆర్ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బాలికలకు 50 నుంచి 100 మంది విద్యార్థినులకు ప్రతిభా ఆధారంగా మొదటి బహుమతిగా రూ.5000/- నగదు, రెండో బహుమతిగా రూ. 3500/- అందజేశారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ్ చౌహాన్ మాట్లాడుతూ బాలికలు భవిష్య త్‌లో ఉన్నతశిఖరాలు అధిరోహించాలన్నారు అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో వివిధ రంగాల్లో రాణించాలన్నారు. విద్యార్థినులకు ప్రతిభ పురస్కారం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఎస్ పీ కే. సృజన మాట్లాడుతూ తన జీవితంలో ఎదురుకున్న ఒడిదుడుకులును పంచుకొని, విద్యార్థినులలో ఆత్మస్థైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో భాగంగా అలంపూర్ వ్యవసాయ ఏ డీ ఏ -సక్రియా నాయక్, మార్కెట్ దెయ్యం-భాస్కర్ రెడ్డి ఎం ఏ కంపెనీ ప్రతినిధులు డీసీ-గోవిందరావు, సుధాకర్ రెడ్డి , సిబ్బంది పాల్గొన్నారు.

17నుంచి నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్ర

- జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్

ధరూర్ : మండల కేంద్రంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాదయాత్ర సన్నాహక సదస్సులో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ హాజరై మాట్లాడుతూ ఈ నెల 17 నుంచి జరగబోయే ఆత్మగౌరవ పాదయాత్రకు సంబంధించి ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తూ ప్రజలను సంఘటితం చేస్తూ రాబోయే రోజుల్లో బహుజన రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా నడిగడ్డ ప్రాంతంలో 21 రోజులు 400 కిలోమీటర్లకు పైగా పెద్ద ఎత్తున ఆత్మగౌరవ పాదయాత్ర ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్రకు గ్రామ గ్రామాన ప్రజలందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. అనంతరం పాదయాత్రకు సంబంధించి నాయకులతో కలిసి రూట్ మ్యాప్ తదితర అంశాలపై చర్చించారు.కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు వామన్ పల్లి రంగస్వామి, పరుశరాముడు, ధరూరు మండలఅధ్యక్షులు నెట్టెంపాడు గోవిందు, ఉపాధ్యక్షులు మునెప్ప, ఆంజ నేయులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ శాంత న్న, సహాయ కార్యదర్శిలు రామకృష్ణ, తిప్పన్న, కార్యవర్గ సభ్యులు మద్దిలేటి నరసింహ, మండల నాయకులు సుదర్శన్,జగదీష్ వలెవీరితో పాటు మల్లకల్ మండల అధ్యక్షుడు విష్ణు ఉపా ధ్యక్షులు ప్రేమ్‌రాజ్ కార్యదర్శి తిమ్మప్ప, నాయకులు లక్ష్మన్న చిన్నరా ముడు, గట్టు మండల ఉపాధ్యక్షుడు, దయాకర్, కార్యదర్శి నరేష్,ఆలూరు వెంక టాములు, జమ్మన్న, రఘుపతి, ఉలిగేప్ప,కె.టి.దొడ్డి మండల నాయ కులు అంజి, భీమన్‌గౌడ్, రాము,దస్తగిరి,ఎల్లేష్,సామియేల్, రాము తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ ధ్రువపత్రాలు జారీ చేయాలి

మాగనూర్ : మాగనూరు మండలకేంద్రంలోని మాదాసి కురువ సంఘం అధ్యక్షుడు ఆధ్వర్యంలో మాదాసి మాదారి కురువలకు ఎస్సీ కుల ధ్రువపత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మాగనూరు మండల కేంద్రంలోని బీర లింగేశ్వర టెంపుల్ నుంచి మాదాసి మాదారి కురువలు తాహసీల్దార్ కార్యాలయనికి ర్యాలీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా తాహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలో మాదాసి కురువ సంఘం వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు తాహసీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. మాదాసి కురువ మదారి కురువ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలరాజ్ , మాదాసి కురువ వివిధ మండల అధ్యక్షులు మాట్లాడారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఇచ్చిన హక్కులు సాధించుకోవడానికి ఎంతటి పోరాటానికైనా సిద్ధం అన్నారు. కార్యక్రమంలో మాదాసి కురువ మాగనూరు మండల అధ్యక్షుడు కే యుగంధర్, మండల యూత్ అధ్యక్షులు యు అశోక్ కుమార్, మాదాసి కురువ రాష్ట్ర నాయకులు దేవర మల్లప్ప, గొర్రెల కాపరుల సహకార సంఘం జిల్లా అధ్యక్షులు కే నాగరాజు, మక్తల్ తాలూకా అధ్యక్షులు కే వెంకటయ్య, మక్తల్ మండల అధ్యక్షులు కురవలింగం, ఉట్కూరు మండల అధ్యక్షులు కురువ లింగప్ప, కృష్ణ మండలం అధ్యక్షులు మహాలింగప్ప, మక్తల్ మండల యూత్ అధ్యక్షులు కే బీరప్ప, భూత్పూర్ గ్రామ సర్పంచ్ కె హనుమంతు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన కుల బాంధవులు ఎల్లలింగ, రాజు, ఆశప్ప, అశోక్, రమేష్, శరణప్ప, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం పేట కలెక్టర్ కోయ శ్రీహర్ష అక్కస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలోని పరిసరాలను పరిశీలించారు.కళాశాలకు అవసరమైన వాటిని ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులకు సరిపడా మూత్రశాలలు లేవని విద్యార్థులు ఇబ్బందికి గురవు తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ స్పందించి మూత్ర శాలలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం పేట మున్సిపాలిటీ తనిఖీ చేసి టౌన్ ప్లానింగ్ ఇంజనీరింగ్ మరియు కౌన్సిల్ హాల్ను పరిశీలించారు. గ్రంథాలయాన్ని తనిఖీ చేశారు. గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను పరిశీలించారు.ప్రిన్సిపాల్,మున్సిపల్ ఏఈ మహేష్ పాల్గొన్నారు.



ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



అలంపూర్‌లో..

నవతెలంగాణ- అలంపూర్

చదువు విజ్ఞానంతోనే సమాజంలో మహిళలు చైతన్యవంతులుగా ముందుకు సాగుతారని లేనిచో మహిళలు అణిచివేతకు గురవుతారని సామాజిక సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ ఉన్నారు. బుధవారం అలంపూర్ పట్టణంలోని కేజీబీవీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బాల్య దశలోనే ఎంతోమంది బాలికలు సమాజంలో అణిచివేతకు, దాడులకు, అత్యాచారాలకు గురవుతున్నారని అన్నారు. మహిళలు కూడా పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్నప్పటికీ ఆయా రంగాల్లో కూడా ఎక్కడో ఒకచోట అణిచివేతకు గురవుతున్నట్లు గుర్తు చేశారు. పురుషులు కూడా మహిళలను గౌరవిస్తూ వారిని ఆయా రంగాల్లో రాణించేందుకు ప్రోత్సహించాలని అన్నారు. చదువు లేకపోవడం, సమాజం పట్ల అవగాహన లేకపోవడంతో మహిళలు వివక్షతకు గురవుతున్నారని, ప్రపంచం విజ్ఞానం వైపు దూసుకుపోతుంటే మన దేశం ఆచారాల పేరుతో మహిళలను వంటింటికే పరిమితం చేయాలనే విధంగా పరిస్థితులు కొనసాగుతున్నాయన్నారు. మూఢాచారాలకు వ్యతిరేకంగా ఆరోగ్యవంతమైన సమాజం కోసం పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు. కుటుంబంలో తల్లిదండ్రులు అమ్మాయిని ఒకలాగా, అబ్బాయిని ఒకలాగా చూసే పరిస్థితులను తల్లిదండ్రులు విడనాడి కొడుకు కూతురిని సమానంగా చూడాలని అన్నారు. కేజీబీవీ విద్యార్థినిలు ప్రదర్శించిన కళారూపాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఉపాధ్యాయినీలను ఈ కార్యక్రమంలో సామాజిక సేవా సమితి (ఎస్ఎస్ఎస్) సభ్యులు జి. రాజు, ఇ.వెంకటరామయ్య శెట్టి, వి. మదిలేటి, డి. రమేష్, నరసింహ, వెంకటస్వామి, ఆశన్న, సుబ్బరాయుడు, నాగేంద్ర, కళాశాల ఎస్ఓ ఫర్హానా బేగం, ఉపాధ్యాయునీలు కుసుమ, విజితా దేవి, శకుంతల, గ్రేశి రామ్, సుకన్య, కామేశ్వరి, వరలక్ష్మి, చంద్రకళ, శ్రీలక్ష్మి , అంతుల్ అతిక్, సౌజన్య, శిరీష పాల్గొన్నారు.

మల్దకల్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని గద్వాల పట్టణంలోని కేఎస్ ఇవెంట్ ఫంక్షన్ హాలో సమత సేవా సమితి అధ్యక్షురాలు గద్వాల ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేడుకలో జెడ్పీచైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య హాజరైయ్యారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ సరితమ్మను బండ్ల జ్యోతమ్మ పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. సమాజంలో సగభాగమైన స్త్రీలు అన్నిరంగాల్లో పురోగమించిన నాడే దేశాభివృద్ధి సంపూర్ణమవుతుందని సీఎం కేసీఆర్ మహిళలకు ప్రత్యేక గుర్తింపు ఇస్తూ సర్పంచులుగా, ఎంపీపీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, జెడ్పీచైర్ పర్సన్, ఎమ్మెల్యేలుగా 33శాతం రిజర్వేషన్ అమలు చేశారని అన్నారు. 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' సందర్భంగా మహిళందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

ఉట్కూర్: కేంద్ర, ప్రభుత్వ ఫాసిస్టు మనువాద దాడికి వ్యతిరేకంగా మహిళలు పోరాటాలు చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కమిటీ నాయకులు గ్రామ సర్పంచ్ జి సావిత్రమ్మ, పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సిద్ధు, బాలకృష్ణగౌడ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని బిజ్వార్‌లో ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించి భగత్‌సింగ్ చౌరస్తాలో సభనిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజధాని ఓపెన్‌లో అంతర్జాతీయ సోషలిస్టు మహిళల రెండోసభ మహిళల పోరాటహక్కుల దీక్ష దినంగా జరపాలని నిర్ణయించిందన్నారు. ఆనాటి డెన్మార్క్ కమ్యూ నిస్టు పార్టీ నాయకురాలు క్లారా జట్కిన్ ప్రతిపాదన సభ ఆమోదించి అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు జరుపుకోవాలని పిలుపునిచ్చిందన్నారు. మహిళా హక్కుల కోసం ఫాసిస్టు విధానాల కు వ్యతిరేకంగా మహిళలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం గ్రామ నాయకులు గాయత్రి, లక్ష్మి, సాయమ్మ, భాగ్యమ్మ వెంకటమ్మ, సంఘం ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

గట్టు : అఖిల భారత ప్రజాతంత్ర సంఘం ఐద్వా ఆధ్వర్యంలో కస్తూర్బా గర్ల్స్ స్కూల్ లో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో 33శాతం రిజర్వేషన్ బిల్లును అమలు చేసి మహిళలకు అంకితం చేయాలన్నారు. నేటి సమాజంలో మహిళలపై అనేక దాడులు పెరుగుతున్నాయని వాటిని అరికట్టడంలో ప్రభుత్వం యొక్క విధివిధానాన్ని అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా మోడీ ప్రభుత్వం శ్వేతా పత్రాన్ని విడుదల చేయాలని అన్నారు. మరియు పార్లమెంటులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను కల్పించే ప్రణాళికను సిద్ధం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ మెంబర్ అంజలి, సుశీల, అనురాధ, రేణుక, నర్మద,పుష్ప తదితరులు పాల్గొన్నారు.



అయిజలో

అయిజ : మున్సిపాలిటీ కార్యాలయంలో మహిళ దినోత్సవ సందర్భంగా వేడుకలను పురస్కరించుకుని కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలిపి మహిళా సిబ్బందిని సన్మానించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్.వీ.ఎం.అబ్రహం మాట్లాడుతూ ఒక స్త్రీ తన ఇంటి తో పాటు సమాజాన్ని దేశాన్ని అభివృద్ధి చేస్తుందని స్త్రీలు ప్రతి రంగంలో అగ్రస్థానంలో నిలిచే మంచి నిర్వాహకులుగా పేరు ప్రతిష్టలు తెచ్చుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంఈఓ మేరమ్మ వివిధ వార్డుల కౌన్సిలర్లు, అధికారులు, మహిళ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు..

ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేద్దాం: పీఓడబ్ల్యూ

నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలో బుధవారం ప్రగతిశీల మహిళా సంఘం (పీ ఓ డబ్ల్యూ) ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని అంబేద్కర్ చౌరస్తా నుంచి నర్సిరెడ్డి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రగతిశీల మహిళా సంఘం పీఓడబ్ల్యూ పేట జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు లక్ష్మి అధ్యక్షత వహించగా కార్యక్రమంలో ముఖ్యవక్తులుగా వచ్చిన పీఓడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మి , జిల్లా కార్యదర్శి సౌజన్య మాట్లాడుతూ 1910 మార్చి 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పడి 112 సంవత్సరాలు అవుతుందని మార్క్ రాజధాని ఓపెన్ లో అంతర్జాతీయ సోషలిస్టు మహిళల రెండవ సభ మహిళల పోరాట హక్కుల దీక్ష దినంగా జరపాలని నిర్ణయించారు. నాటినుంచి డెన్మార్కు కమ్యూనిస్టు పార్టీ నాయకురాలు క్లారా జట్కా ప్రతిపాదన సభ ఆమోదించి అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవాలని పిలుపు నిచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకులు విజయ, సరళ, సునీత, రాధిక, అనిత, లక్ష్మీ మాధవి, గజలమ్మ, మంజుల, సీపీఐ ఎంఎల్ ప్రజాపంతా డివిజన్ నాయకులు కాశీనాథ్, ప్రశాంత్, బీ.నరసింహ, మండల కార్యదర్శి బాలకృష్ణ, రాములు, హాజీ మల్లంగ్ ఏ. నరసింహ ,వై .సాయిలు, రాములు, సలీం, నారాయణ ,రాము, టీ.రాములు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ధరూర్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని గద్వాల పట్టణంలోని కే.ఎస్.ఇవెంట్ ఫంక్షన్ హాలో సమత సేవా సమితి అధ్యక్షురాలు గద్వాల ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి కృష్ణమోహన్ రెడ్డి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలో జోగులాంబ గద్వాల జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య. హాజరయ్యారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్‌ను బండ్ల జ్యోతమ్మ పుష్పగుచ్చాం ఇచ్చి ఆహ్వానించారు.. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ ."యత్ర నార్యస్తు పూజ్యంతే, రమంతే తత్ర దేవతాః" అనే ఆర్యోక్తికి అనుగుణంగా సామాజిక విలువలను మరింతగా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరమున్నదని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం' సందర్భంగ మహిళందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం వర్ధిల్లాలని, శ్రామిక మహిళా పోరాటాలు వర్ధిల్లాలని నినాదాలతో సభను ముగించారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు పోవాలని జిల్లా పౌర సంబం ధాల అధికారి చెన్నమ్మ అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా డీపీఆర్ఓ కార్యాలయంలో కార్యాలయం టైపిస్ట్ షాకీర్ నవాజ్, టెక్నికల్ సబార్డినేట్ జావిద్, సిబ్బంది ఆధ్వర్యంలో డీపీఆర్ఓ కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు.



ధరూర్‌లో..



మల్దకల్‌లో..

ఇథనాల్ కంపెనీని ఎత్తివేయాలని పాదయాత్ర



మరికల్ : మండలంలోని చిత్తనూర్ గ్రామంలో జూరాల ఆర్గానిక్ కంపెనీని ఎత్తివేయాలని విత్తనాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో చిత్తూరు గ్రామం నుంచి మరికల్ మండల కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. తాహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యయన వేదిక అధ్యక్షులు ఎం వెంకటరమణ మట్లాడుతూ బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్భంగా చిత్తనూరు మహిళల ఆత్మగౌరవంను నిలబెట్టుకుందాం. మరికల్ ఇందిరాగాంధీ చౌరస్తా బొడ్డెమ్మ ఆటపాటలతో తినాల కంపెనీ ఎత్తివేయాలని నినాదాలు చేశారు. దళిత, బహుజన, శ్రామిక మహిళల పై దాడులు చేసి అవమానించిన సర్పంచ్ భర్త రఘునాథ్ రెడ్డి, ఎంపీటీసీ దేవేందర్రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి వారి అనుచరులను వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. ఇథనాల్ కంపెనీకి వ్యతిరేకంగా పోరాడుతున్న చిత్తనూర్ యువక మండలి సభ్యులపై, దళిత మహిళపై పెట్టిన అక్రమకేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. చిత్తనూరు గ్రామ ప్రజలందరి పై సాంఘిక బహిష్కరణను అమలు చేసిన సర్పంచ్, ఎంపీటీసీలను ఆ పదవుల నుంచి వెంటనే భర్తరఫ్ చేయాలన్నారు. పాలమూరు యూనివర్సిటీ,చిత్తనూరు గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ కెమికల్ ఫ్యాక్టరీని రద్దు చేయాలని చిత్తనూరు, ఎక్లాస్పూర్ తదితర బాధిత గ్రామాల రైతులు, మహిళలు, యువకులు అందరూ కలిసి 54 గ్రామాల గుండా 11 రోజుల పాదయాత్ర చేశారు. చిత్తనూరులో ప్రారంభమైన ఆ పాదయాత్ర చివరి రోజు తేది:21-02-2023 న ఆత్మకూరులో వేలాది మందితో భారీ ర్యాలీ - బహిరంగ సభలు విజయవంతంగా జరిగాయి. ఇథనాల్ కంపెనీకి వ్యతిరేకంగా బాధిత గ్రామాల ప్రజలు ఐక్యమత్యంతో నిలబడి పోరాడటాన్ని సహించలేని పాలక ప్రజా ప్రతినిధులు, అధికారులు కంపెనీ యాజమాన్యంతో కుమ్మక్కై, బాధితుల మీదే బండలు అన్నట్లు చిత్తనూరు యువక మండలి సభ్యులు పదిమందిపై, బాధిత దళిత మహిళ అనిత పై అక్రమంగా హత్యాయత్నం కేసులు నమోదు చేశారు. చట్టం న్యాయం లను రక్షించవలసిన ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇథనాల్ కంపెనీ యజమాన్యం వైపు నిలబడుతున్న ఇట్లాంటి ప్రస్తుత స్థితిలో మార్చ్ 8 అంతర్జాతీయ మహిళా పోరాట దినోత్సవం సందర్భంగా మహిళల ఆత్మగౌరవం కాపాడుకుందాం. నిందితులను అరెస్ట్ చేసేవరకు పోరాడుదాం. చిత్తనూరు ఇథనాల్ కెమికల్ ఫ్యాక్టరీ రద్దు చేసేవరకు ఈ పోరాటం ఆగదని ఎలుగెత్తి చాటుదాం.కార్యక్రమంలో చిత్తనూరు ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు బండారి నర్సప్ప, కులనిర్మూలన పోరాట సమితి నాయకులు, యం. రాఘవాచారి,పాలమూరు అధ్యయన వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్,జి. నాగేష్ జిల్లా కన్వీనర్,జె.చక్రవర్తి, కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి, రాష్ట్ర ప్రధానకార్యదర్శి, నాగరాజు, జిల్లా నాయకులు,పాలమూరు యూనివర్సిటీ, బండారి లక్ష్మయ్య , కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి ఆల్ ఇండియా కన్వీనర్, పాలమూరు అధ్యయన వేదిక నాయకులు ఎం వెంకట్రాములు, సుదర్శన్.చిత్తనూరు యువక సభ్యులు మురళి, చక్రవర్తి ,చింతలయ్యరైతు మండలి సభ్యులుఎక్లాస్పూర్ యువక, రైతు మండలి సభ్యులు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఫాసిస్టు, మనువాద దాడికి వ్యతిరేకంగా మహిళలు పోరాడాలి



ధన్వాడ : పాతపల్లి గ్రామంలో ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో పిఓడబ్ల్యూ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించి భగత్ సింగ్ చౌరస్తాలో సభ నిర్వహించారు గ్రామ సర్పంచ్ జి కృష్ణయ్య ,మహిళలను ఉద్దేశించి, మాట్లాడుతూ 1910 మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినం ఆవిర్భావం జరిగి 112 సంవత్సరాలు అయింది 10 మార్క్ రాజధాని ఓపెన్ లో అంతర్జాతీయ సోషలిస్టు మహిళల రెండవ సభ మహిళల పోరాట హక్కుల దీక్ష దినంగా జరపాలని నిర్ణయించింది ఆనాటి డెన్మార్క్ కమ్యూనిస్టు పార్టీ నాయకురాలు క్లారా జట్కిన్ ప్రతిపాదన సభ ఆమోదించి అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు జరుపుకోవాలని పిలుపునిచ్చింది శ్రామిక మహిళా సంఘాలు సంస్థలు ఉద్యోగులు హక్కుల దినంగా మహిళల ఆర్థిక రాజకీయ సాంఘిక సాంస్కృతిక సమస్యలను చర్చించుకునేందుకు సంఘటిత మయ్యేందుకు స్ఫూర్తిదాయకంగా జరుపుతూ వస్తున్నారు దేశంలో మహిళలపై ఆర్థిక సాంఘిక సామాజిక సంస్కృతిక ఆర్థిక దోపిడి కొనసాగుతున్నది మహిళలపై లైంగిక వేధింపులు వివక్షతలు అధికమవుతూనే ఉన్నాయి మహిళలకు దిశా నిర్భయ ఇతర ఎన్ని చట్టాలు తెచ్చిన అమలు చేయడంలో విఫలమైనాయి జనాభాలో సగభాగం ఉన్న మహిళలపై దేశంలో ప్రత్యేకించి బిజెపి పాలిత రాష్ట్రాలు దాడులు అత్యాచారాలు హత్యలు పెరిగిపోయాయి వ్యవసాయ రంగంలో 75 శాతం మహిళలు పనిచేస్తున్నారు. కానీ తొమ్మిది శాతం భూమి కూడా లేదు 60 శాతం మహిళలకు ఎలాంటి ఆస్తిపాస్తులు లేవు 34 శాతం మంది మహిళలు అసంఘటిత రంగంలో పనిచేస్తున్నారు. నేటికీ ఇంటి పని వంట పని పిల్లలు పెంపకం మహిళల బాధ్యత ఉన్న ప్రసాదించే భావజాలం స్త్రీలపై స్వారీ చేస్తున్నది. అశ్లీల,మనువాద భావజాలాలు విస్తృ తంగా విశృంఖలంగా వ్యాప్తి చెందడం వల్ల మహిళలు పసిపిల్లలపై ఘోరాలు జరిగిపోతున్నాయి. మతము మూఢత్వము పెంచి పోషించడం వల్ల దేశంలో ఫాసిస్టు ధోరణి పెరిగిపోయింది. అన్నారు. సమాన పనికి సమాన వేతనం అమలు కావడం లేదన్నారు మహిళలపై వివక్షత కొనసా గుందుతున్నారు. మహిళా హక్కుల కోసం ఫాసిస్టు విధానాల కు వ్యతిరేకంగా మహిళలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకులు రాధమ లలితా, గ్రామా నాయకులు పార్వతమ్మ, సుజాత,సేనమ్మ ,వెంకటమ్మ ,అంజమ్మ సంఘం ప్రతినిధులు మహిళలు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

అయిజ : అయిజ పట్టణ ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని గ్రంథాలయ మాజీ జిల్లా చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం రెడ్డి ఇంజినీరింగ్ పోతుల నర్సింహరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక రాయచూరు టు కర్నూల్ రోడ్డు వద్ద తాగునీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీన్ని పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించి వారు మాట్లాడారు. వేసవిలో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ చైర్మన్ చిన్న దేవన్న, సింగిల్ విండో అధ్యక్షుడు పీ. మధుసూదన్‌రెడ్డి, పురపాలక సంఘ వైస్ చైర్మన్ మాల నరసింహులు, బీఆర్ఎస్ నాయకులు నరసింహా రెడ్డి రవి ప్రకాశ్ రెడ్డి, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

13న ప్రజావాణి రద్దు

నారాయణపేటటౌన్ : మార్చి 13న సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.13న ఎమ్మెల్సీ ఎన్నికలు ఉన్నందున ఆరోజు కలెక్టరేట్లో జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు గమనించి ఎవరూ ప్రజావాణికి రావద్దని సూచించారు.

ఎమ్మెల్యే పరామర్శ

అయిజ : అయిజ పట్టణ పరిధిలో లోని ఎస్సీ కాలనీ కి చెందిన మాజీ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు దేవ సాయం అనారోగ్యంతో బాధపడుతున్నాడు.ఈ విషయం తెలుసుకున్న అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్. వీ.ఎం.అబ్రహం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.పట్టణంలోని ఎక్లస్ పురం రోడ్ నందు మాల పేటకు చెందిన మాల బుడ్డన్న కుమార్డు చిన్న, గత కొద్ది రోజుల క్రితం బైక్ పై వెళ్తుండగా ప్రమాదవశాత్తూ కింద పడి వెన్నెముకకు శస్త్రచికిత్స జరగింది. ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్లి పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందచేశారు .అనంతరం సీఎం సహాయ నిధి కింద సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే వెంట .మల్లికార్జున్ రెడ్డి ,బీచు పల్లి ఆలయ ధర్మకర్త ఆంజనేయులు, నరేంద్ర వర్మ , రాజేష్, బీ ఆర్ ఎస్ వీ మల్లికార్జున్ ,అంజి ,చిన్న యాదవ్ ,అనిల్ ,భూపతి నాయుడు ,శేకర్ , యేసు రత్నం మరియు బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు మరియు అజయ్ అన్న సేవా దళం సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ తీగ తగిలి బాలుడు మృతి

కృష్ణ : విద్యుత్ తీగ తగిలి ఎనిమిదేళ్ల బాలుడు మృతి చెందిన ఘటన కృష్ణ మండలం హిందూపూర్ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మాలప్ప కొడుకు ఎల్లలింగ అనే ఎనిమిదేళ్ల బాలుడు క్రికెట్ బాల్ ఆడుతూ మిద్దే పైన బాల్ పడినప్పుడు దాన్ని తీసుకోరావడానికి మిద్దె పైకి వెళ్లిన బాలుడు తమ ఇంటి పైన ఆనుకుని ఉన్న కరెంటు స్తంభం తీగను అనుకోకుండా తాకి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇంటి పైనుంచి వెళ్లిన కరెంటు స్తంభాలకు విద్యుత్ అధికారులు రక్షణ కవచనీ ఏర్పాటు చేయకపోవడంతో ఈ దుర్ఘటన జరిగిందని గ్రామస్తులుఆవేదన వ్యక్తం చేశారు.

నేటి నుంచి స్వామివారి బ్రహ్మోత్సవాలు

మాగనూర్ : మండలంలోని నేరడగం గ్రామంలో పశ్చమాద్రి సంస్థాన విరక్తమఠం నేరడగం సిద్ధ లింగమాసంలో సిద్ధ లింగమాస్వాముల వారి జాతర మహోత్సవం గురువారం నుంచి 11వరకు జాతరోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పంచమా సిద్ధలింగ మహా స్వామి బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 1నుంచి 11 వ తారీకు వరకు రోజు సాయంత్రం 7:30 గంటల నుంచి తొమ్మిది గంటల 30 నిమిషాల వరకు అంత రంగా దర్శన ప్రవచన కార్యక్రమం ఉంటుందన్నారు. నేడు ప్రభోత్సవం రేపు రథో త్సవం ఎల్లుండి తొట్ల కార్యక్రమం ఉంటుందని అన్నారు. కార్యక మాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకుపాత్రులు కావాలని కోరారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ధన్వాడ : మండలంలోని మం త్రోని పల్లి గ్రామంలో రూ.9 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఇట్టి కార్యాలయంలో సర్పంచ్ శాంతమ్మ వెంకటస్వామి, ఉప సర్పంచ్ చెన్నయ్య , మండల యూత్ ప్రధాన కార్యదర్శి ఎం నర్సింలు, అధ్యక్షుడు ఆంజనేయులు,రాజు , అనంతయ్య, తిమ్మయ్య ఆంజనేయులు, బాలప్ప, వెంకటప్ప , చిన్నయ్య , రాజు , ఆంజనేయులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్ భవనానికి భూమిపూజ

ధన్వాడ : నారాయణపేట జిల్లాలోని ధన్వాడలో ధన్వాడ పోలీస్ స్టేషన్ నూతన భవన నిర్మాణానికి ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు బుధవారం భూమిపూజ నిర్వహించారు. ధన్వాడ గ్రామ కంఠంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పక్కన గల ఒక ఎకరా స్థలంలో అగునాతన హంగులతో ధన్వాడ పోలీస్ స్టేషన్ నూతన భవనానికి భూమి పూజ చేశారు. అనంతరం ఎస్పీమాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు తర్వాత పోలీసుల పనితీరులో గణనీయమైన మార్పులు వచ్చాయని , పోలీస్ శాఖ పనితీరు ఎంతగానో మెరుగుపడిందన్నారు. ధన్వాడ పోలీస్ స్టేషన్ నూతన భవనాన్ని అధునాతన హంగులతో కట్టడం జరుగుతుందని పేర్కొన్నారు.ఫిర్యాదులు చేయడానికి వచ్చేవారికి కూడా ఎంతో వెసులుబాటు లభిస్తుందని అన్నారు.హౌసింగ్ అధికారులకు, కాంట్రాక్టర్లకు ఎస్పీ ధన్వాడ పోలీస్ స్టేషన్ నూతన భవనాన్ని పటిష్టంగా నిర్మించాలన్నారు. త్వరగా పనులు పూర్తి చేయాలని సీఐ, ఎస్సై లు ప్రతిరోజు పనులను పర్యవేక్షించాలని ఎస్పీ సూచించారు. కార్యక్రమంలో సీఐ శ్రీకాంత్ రెడ్డి, హౌసింగ్ బాలాజీ, సాయి కుమార్, ధన్వాడ ఎస్సై రమేష్ తదితరులు పాల్గొన్నారు.